# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

శనివారం 26, ఆగస్టు 2023 | 16 పేజీలు




## వరలక్ష్మీ వ్రతం, కుంకుమ పూజల వేడుకలతో
# కళకళలాడిన శ్రీ మహాశక్తి దేవాలయం



2లో...

## మొబైల్స్ నుంచి పిల్లల్ని
# రక్షించండి



తల్లిదండ్రులకు విద్యాసంస్థల హెచ్చరిక

పెద్దలు కూడా అలవాట్లు మానాలంటున్న నిపుణులు

స్వీయ నియంత్రణ లేకుంటే ముప్పుతప్పదట

2 లో..

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:** కుటుంబాల్లోని సభ్యులందరూ హోటళ్ళు రెస్టారెంట్లలో మనకు కనిపించేవారూ, రోడ్డుమీది పాదాచారులూ, చివరికి ఆటోల్లో ప్రయాణించే దినసరి కూలీలూ, ఇలా ప్రతీ ఒక్కరూ ఒంటరిగా ఉన్నా లేదా సమూహంలోనైనా, మొబైల్ ఫోన్‌కి అంకితమైపోవడం నిత్యకృత్యం. అవసరార్ధమో, అనవసర కార్యమో, ఏదైనాగానీ సమాజాన్ని ఈ జాడ్యం పీడిస్తున్నది. ఇది సరికాదని తెలిసినా, పద్ధతి మార్చుకుని ఈరోజు నుంచి దీన్ని వదిలేద్దామని మనసులోనే ప్రతిజ్ఞలు చేసుకున్నా, ఎవరి వల్ల కావడంలేదనేది కూడా అందరిదీ స్వీయానుభవమే. ఇంక ఈ భూతాన్నుంచి బయటపడలేమనే ఆందోళన కూడా కలుగుతున్నది. ఎవరో కొందరు మాత్రం సెల్‌ఫోన్‌లకు బానిసలు కాకుండా హాయిగా జీవిస్తున్నవారూ లేకపోలేదు. కాకపోతే చాలా తక్కువమంది ఉంటారు. నానాటికీ ఈ సమస్య తీవ్రతరమవుతున్నది.



## దివ్యాంగుల సంక్షేమమే
# ప్రభుత్వ ధ్యేయం

308 మంది దివ్యాంగ పిల్లలకు కృత్రిమ అవయవాలు పంపిణీ

దివ్యాంగులకు సమాజంలో ఒక వ్యక్తిగా ప్రత్యేక స్థానం


జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష

2 లో..

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** దివ్యాంగులకు సమాజంలో ఒక వ్యక్తిగా ప్రత్యేక స్థానం కల్పించడం, దివ్యాంగుల సంపూర్ణ అభివృద్ధికి ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష పేర్కొన్నారు. శుక్రవారం రోజున జగిత్యాల పట్టణంలో అలిమ్‌కో సమగ్ర శిక్ష భారత కృత్రిమ అవయవాల నిర్మాణ సంస్థ అండ్ సమగ్ర శిక్షా, తెలంగాణ ప్రభుత్వం వారి ఆధ్వర్యంలో ఉచిత ఉపకరణాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్, జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్, కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషలు పాల్గొన్నారు.

## బైపాస్ రోడ్డుల డివైడర్ ఎవెన్యూ ప్లాంటేషన్ పనులను
# త్వరిగతిన పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



2 లో..

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** సిరిసిల్ల మున్సిపాలిటి పరిధిలో రెండు బైపాస్‌ల డివైడర్, ఎవెన్యూ ప్లాంటేషన్ పనులను త్వరిగతిన పూర్తి చేయాలి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మున్సిపల్ ,పంచాయితి రాజ్ అధికారులను అధికారులను అదేశించారు. శుక్రవారం సిరిసిల్ల మున్సిపాలిటి పరిధిలో రెండు బైపాస్ డివైడర్ ఎవెన్యూ ప్లాంటేషన్ పనులను జిల్ల కలెక్టర్ పంచాయితి రాజ్ కార్యనిర్వహక ఇంజనీర్ అధికారులతో క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.

## 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికీ
# ఓటు హక్కు కల్పించాలి



జిల్లాకలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఓటరు అవగాహన కార్యక్రమాల నిర్వహణపై సమీక్ష

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** అర్హులైన ప్రతీ ఒక్కరికి ఓటు హక్కు కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. 2వ పేజీలో...

# మొబైల్స్ నుంచి పిల్లల్ని రక్షించండి

మొదటి పేజి తురువాయి..

భారత దేశ జనాభాలో 1.10 బిలియన్ మొబైల్ వినియోగదారులున్నారని, ఇది 77శాతానికి పైగా నమోదయిందంటూ, ప్రభుత్వం చెబుతున్న గణాంకాలను చూస్తే, ఇది సాంకేతిక విప్లవమా లేక సమస్యల వలయమా అనే ఆందోళన కలుగుతున్నది. వృధ్ధులు మొదలుకుని పసి పిల్లల దాకా ఈ విషవలయంలో కూరుకుని అల్లాడుతున్నారు. మానసిక–శారీరక రుగ్మతలకు బలైపోతున్నారు. ఇదంతా మనందరికీ తెలిసిన విషయమే. ఈ నేపథ్యంలో అనేక విద్యాసంస్థలు తలితండ్రులను హెచ్చరిస్తూ సూచనలు ఇస్తున్నారు. ప్రభుత్వ ప్రైవేటు రంగాల ఉపాధ్యాయులు, అధ్యాపకులు మొబైల్స్ వాడకానికి సంబంధించి, పిల్లలను దూరంగా ఉంచాలని కోరుతున్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ వారి చేతికి ఫోన్‌లు ఇవ్వకూడదని, అసలు అందుబాటులో ఉంచకుండా జాగ్రత్తలు తీసుకోవాలని యాజమాన్యాలు పెద్దఎత్తున తలితండ్రులను అప్రమత్తం చేస్తున్నాయి. ఈ క్రమంలో ప్రభాతవార్త ఇదే అంశానికి సంబంధించిన వ్యాసాన్ని అందిస్తూ తద్వారా ఎంతోకొంత మార్పు వస్తుందనే ఆశతో ఈరంగంలోని నిపుణుల పరిశోధనాంశాలను పొందుపరచడం జరుగుతున్నది.

**మొబైల్ ఫోన్‌లతో ఐదు ప్రధాన నష్టాలు :** ప్రపంచ ఆరోగ్య సంస్థకు చెందిన అనేకమంది నిపుణులు సెల్‌ఫోన్ వాడకం ద్వారా ఎదురయ్యే ఐదు రకాల ప్రధాన సమస్యలను అధికారికంగా ప్రకటించారు. ముఖ్యంగా చిన్నారులకు అరిష్టాన్ని తెచ్చిపెడుతున్నదని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఇందులో మొదటిది మెదడు సంబంధిత వ్యాధులు సంక్రమిస్తున్నాయట. వీడియోగేమ్స్, ఫోన్‌కాల్స్, మెసేజెస్ కి పిల్లలు కూడా అలవాటు పడిపోయినట్లు వారు తమ పరిశోధనలో వెల్లడించారు. దీనివల్ల ఎలక్ట్రోమాగ్నటిక్ రేడియేషన్ ప్రభావం పిల్లల సున్నితమైన మెదడుమీద పెనుప్రభావం చూపించి, నరాల వ్యవస్థను దెబ్బతీస్తుందని చెప్పారు. మొబైల్‌ని ఇలా ఒక్క నిముషం పాటు వాడితే, అది గంటకు పైగా చిన్నారుల నాడీవ్యవస్థకు చేటు తెస్తుందని అంటున్నారు. తద్వారా వారి విద్యాసంబంధ అంశాలన్నీ దారి తప్పుతాయని వివరించారు. ప్రతీదానికీ నెట్ మీద ఆధారపడి ఆ సమాచారాన్ని తమ నిత్యవిద్యావిధానానికి జోడించుకుంటూ మనుగడ సాగే అలవాటు మితిమీరి.,విద్యార్థుల విద్యా ప్రమాణాలు కూడా దిగజారిపోతాయని తమ అధ్యయనంలో తెలిసిందంటూ ఆ నిపుణులు పేర్కొనడం నిజంగా ఆందోళనకరమే. ప్రధానంగా ఏకాగ్రత పోతున్నదట. దీంతో చదువులపట్ల ఆసక్తిని కోల్పోవడాన్ని ఆ స్టడీలో గ్రహించారట. తీవ్రమైన నీరసం, కళ్ళు అలసిపోయి షార్ట్‌సైట్ (చత్వారం) రావడం, అంతే కాకుండా సంతోష లేదా దు:ఖ సమయాల్లో రిలీక్స్ కోసం మొబైల్‌ఫోన్‌ని ఆశ్రయించే దురలవాటుకి బానిసైపోతున్నారని వారు మరో ఆసక్తికర అంశాన్ని వెల్లడించారు. ప్రతీ చిన్న విషయానికీ చిరాకుపడిపోవడం, మానసిక ప్రశాంతతను కోల్పోతూ, ఎక్కువ సమయం ఒంటరిగా గడపడానికే ఇష్టపడటం వంటి విపరీత ప్రవర్తనలు పెరిగిపోవడం దీన్ని"నోమోఫోబియా" రుగ్మతగా వైద్యులు వర్గీకరించారు.

**నిద్రలేమితో అవస్థలు :** ఇలా గంటలతరబడి ఫోన్‌ని వాడటమే కాకుండా, ఉదయం నిద్ర లేవడానికి కూడా ఇదే మొబైల్‌లో "అలారం" పెట్టుకుని పడుకోవడం, అదికూడా దిండుకింద తలకి దగ్గరగా ఉంచుకోవడంతో మైక్రోవేవ్ రేడియేషన్ మూలంగా చిన్నారుల సుఖనిద్రకూడా కరవైపోతుందని చెప్పారు. క్రమేపీ ఇది వారి మానసిక స్థితిని బలహీనపరచచడమే కాకుండా, శారీరక రుగ్మతలను కూడా తెచ్చిపెడుతుందని, స్థూలకాయం వస్తుందని భయందోళనలు వ్యక్త పరిచారు. మరి దీనికి పరిష్కారమేమి ? అదే అధ్యయనకారులు ఈ సమస్యకు కొన్ని పరిష్కారమార్గాలను కూడా సూచించారు. ఇందులో మొదటిదేమంటే.,అసలు పెద్దలే ముందుగా మితిమీరిన మొబైల్‌ఫోన్ వాడకాన్ని స్వీయనియంత్రణలోకి తెచ్చుకోవాలి. ఏదో ముఖ్యమైన అంశంకోసం మాత్రమే ఈ సాధనాన్ని వినియోగించుకుని, అనవసరంగా ప్రతీ దానికీ దానిమీద ఆధారపడి, దానికి బానిసైపోయే స్థితినుంచి బయటపడటానికి ప్రయత్నించాలి. ఇలా చేయడం వల్ల చిన్నపిల్లలకు కూడా ఫోన్ అందుబాటులో లేకుండా పోతుంది. పెద్దవాళ్ళే ముఖాల్లో ఫోన్‌లు పెట్టుకుని కూర్చుంటే పిల్లలు కూడా అదే ఆదర్శంగా తీసుకుంటారనే విషయాన్ని విస్మరించరాదని చెప్పారు. ఏదేని విజ్ఞాన సంబంధ విషయాలను పిల్లలకు మొబైల్‌ద్వారా బోధించాల్సి వస్తే, పెద్దలే దగ్గరుండి హెడ్‌ఫోన్‌లను వినియోగించాలని, సాధ్యమైనంత తక్కువ ధ్వని (లోవాల్యూమ్)ఉండేలా చూసుకోవాలన్నారు. పిల్లలు నిద్రకి ఉపక్రమించడానికి కనీసం రెండు గంటలముందుగా సెల్ వినియోగాన్ని ఆపేస్తే, పిల్లలతో పాటుగా, పెద్దలకు కూడా హాయిగా నిద్రపడుతుందన్నారు. ఈ ప్రమాదంనుంచి మన చిన్నారులను కాపాడుకుందామా ? లేక పెద్దలుకూడా వాళ్ళ అలవాట్లను ఏమాత్రం మార్చుకోకుండా, వీరిదారిలోనే భావితరాలను నడిపిస్తూ వారి గొంతులు కోద్దామా ? సమాజమే తేల్చుకోవాలి. ఇందులో వాళ్ళువీళ్ళు అని లేదు.,ప్రతీ పౌరుడి బాధ్యత ఉన్నది. ఎవరికి వారే ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. ఈక్షణమే ఈ మితిమీరిన మొబైల్ వినియోగపు దురలవాట్లనుంచి బయటపడటానికి మనసుల్లోనే భీష్మప్రతిజ్ఞలు చేసుకుందాం.

# దివ్యాంగుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

మొదటి పేజి తురువాయి..

308 మంది దివ్యాంగ పిల్లలకు కృత్రిమ అవయవాలు పంపిణీ భవిత సెంటర్స్ ద్వారా వివిధ వైకల్యం కలిగిన దివ్యాంగులకు ఫిజియోథెరపీ,మాటలు రాని వారికి స్పీచ్ థెరపి ఇప్పించడం దివ్యాంగులకు సమాజంలో ఒక వ్యక్తిగా ప్రత్యేక స్థానం కల్పించడం జరుగుతుందన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగ సంరక్షించుకుంటారని,ప్రభుత్వ ఇచ్చిన సౌకర్యాలు వారు వినియోగించుకోవాలని ఆత్మస్థైర్యంతో దివ్యాంగులు జీవించేలా సహాయ సహకారాలు అందిస్తున్నామని అన్నారు.సమగ్ర శిక్ష అభియాన్‌లో ఒక సెపరేట్ విభాగం నడుస్తుందని దీంట్లో భాగంగానే ప్రత్యేకంగా శిక్షణ అయిన టీచర్స్‌ను నియమించుకుని ఐఆర్‌టిసి భవిత సెంటర్స్‌లో దివ్యాంగులు చాలా మంది నమోదు చేసుకొని మానసిక శారీరక దివ్యాంగులకు ఫిజియోథెరఫీ, మాటలు రాని వారికి స్పీచ్ థెరఫీ ఇప్పిస్తున్నామన్నారు. విద్యాశాఖ ద్వారా విధ్యా సంక్షేమానికి జిల్లాలో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు.దివ్యాంగులను గుర్తించి వీల్‌చైర్స్ ట్రైసైకిల్స్ క్లచెస్ వివిధ ఇతర పరికరాలు అందించామన్నారు.స్థానిక ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ మాట్లాడుతూ దివ్యాంగుల అవసరాలను గుర్తించి అండగా నిలుస్తున్న ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది ఒక తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమేనని అన్నారు.తెలంగాణ ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో వికలాంగులకు ప్రథమ ప్రాధాన్యత కేటాయిస్తూ వారికి అధిక నిధులు వెచ్చించి అనేక సహాయ ఉపకరణాలు అందిస్తున్న చరిత్ర తెలంగాణ ప్రభుత్వానిదని కొనియాడారు.వికలాంగులకు ఏ సహాయ ఉపకరణాలు అందించిన అవి 100 శాతం ఉచితంగా అందిస్తున్నామని వాటిని సద్వినియోగం చేసుకోవాలని దివ్యాంగులను కోరారు.ఈ మధ్యనే వికలాంగుల శాఖను ప్రత్యేక శాఖగా కేటాయించి ప్రభుత్వం వారికి అండగా నిలిచిందని గుర్తు చేశారు.ప్రభుత్వ ఉద్యోగాల్లో 4 శాతం సంక్షేమ పథకాల్లో 5 శాతం అమలు చేస్తున్నామన్నారు.సంస్థ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న విధంగా వికలాంగులకు అండగా ఉంటామని ముందుకు వచ్చి గొప్ప మనసును చాటుకున్న కంపెనీలకు వారు ధన్యవాదాలు తెలిపారు.జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ దావ వసంత మాట్లాడుతూ తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించి దివ్యాంగులకు ఆర్థిక భరోసా కల్పిస్తూ 4016 ఫించన్ అందించడం మన రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ గారికే సాధ్యమైందని తెలిపారు.దివ్యాంగులు ఆత్మస్థైర్యాన్ని కోల్పోకుండా తల్లిదండ్రులు వాడికి చేదోడు అందిస్తూ వారికి విద్యాబుద్ధులు నేర్పించి అన్ని రంగాల్లో రాణించే విధంగా చూడాలన్నారు.ఈరోజు దివ్యాంగులకు 15 రకాల ఉపకరణాలు అందించామని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.అనంతరం స్థానిక జెడ్పి చైర్‌పర్సన్ ,జిల్లా కలెక్టర్,సంబందిత ప్రజాప్రతినిధులు దివ్యాంగులకు ఉపకరణాలు అందించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బిఎస్ లత,మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్,స్థానిక కౌన్సిలర్ చుక్క నవీన్,డిఈవో జగన్‌మోహన్‌రెడ్డి, ఉపాధ్యాయులు,విద్యార్థులు,వ్యాధి బాధిత లబ్దిదారులు,తదితరులు పాల్గొన్నారు.



# 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలి

మొదటి పేజి తురువాయి..

శుక్రవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అదనపు కలెక్టర్ జివి.శ్యాం ప్రసాద్ లాల్‌తో కలిసి ఓటరు జాబితా సవరణ, ఓటరు అవగాహన కార్యక్రమాల నిర్వహణ అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో ఆర్డీఓలు, తహశీల్దార్‌లతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండవ ఓటరు జాబితా సవరణ కార్యక్రమం పకడ్బందీగా జరిగేలా చర్యలు తీసుకోవాలని, నూతన మహిళా ఓటర్ల నమోదుపై ప్రత్యేక శ్రద్ధ వహించి, కార్యాచరణ అమలు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రతీ డిగ్రీ, జూనియర్ కళాశాల పర్యటించి, ఓటు ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాలని అన్నారు. జిల్లాలో ఉన్న వివిధ పరిశ్రమలలో పని చేసే కార్మికులు ఓటరుగా నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్డీఓలు మధుమోహన్, వి.హనుమ నాయక్, తహశీల్దార్‌లు, కలెక్టరేట్ సి సెక్షన్ సూపరింటెండెంట్ ప్రకాష్, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ ప్రవీణ్, ఈ సెక్షన్ సీనియర్ అసిస్టెంట్ వినయ్ తదితరులటున్నారు.



## వరలక్ష్మీ వ్రతం, కుంకుమ పూజల వేడుకలతో
# కళకళలాడిన శ్రీ మహాశక్తి దేవాలయం

- వేడుకల్లో పాల్గొన్న ఎంపీ బండి సంజయ్, అస్సాం, కర్ణాటక ఎమ్మెల్యేలు





**కరీంనగర్ కల్చరల్, ప్రభాతవార్త:** కరీంనగర్ పట్టణంలో శ్రీ మహాదుర్గా, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహా సరసన్వతి అమ్మవార్లతో కొలువుదీరిన మహిమాన్విత క్షేత్రం శ్రీ మహాశక్తి దేవాలయంలో శ్రావణ శుక్రవారం, వరలక్ష్మీ వ్రతం పురస్కరించుకొని ఉదయం నుంచి ప్రత్యేక పూజలు జరిగాయి. అర్చకులు అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించారు. దేవాలయ ప్రాంగణమంతా పుష్పాలతో, విద్యుత్ దీపాలతో దేదీప్యమానంగా అలంకరించారు. ఉదయం మహిళలు అమ్మవార్లకు ఒడి బియ్యం సమర్పించుకొని, తమ మొక్కులు చెల్లించుకున్నారు. విజయాలను, లక్ష్మి కటాక్షాననఇన, జ్ఞానాన్ని అందించే శక్తి వంతమైన ముగ్గురు అమ్మవార్ల సన్నిధిలో ఒకరికొకరు మహిళలు వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. ముగ్గురు అమ్మవార్ల సమక్షంలో వరలక్ష్మీ వ్రతాన్ని, కుంకుమ పూజలను ఆచరించారు. తద్వారా శుభ ఫలితాలు కలుగుతాయనే భావనతో అశేష సంఖ్యలో తరలివచ్చిన మహిళా భక్తులతో శ్రీ మహాశక్తి దేవాలయం పోటెత్తింది. కరీంనగర్ పట్టనుండి నుండే కాకుండా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన మహిళలు సాయంత్రం వరలక్ష్మి వ్రతము, సామూహిక కుంకుమ పూజాలు చేపట్టారు. అలాగే కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్‌కుమార్, కరీంనగర్ పర్యటనకు వచ్చిన కర్ణాటక, అస్సాం రాష్ట్రాల బీజేపీ ఎమ్మెల్యేలు సికె.రామమూర్తి, బస్వరాజ్ మట్టిమాడు, ధర్మేశ్వర్ కోన్వర్, దిగంత కలిత, ధీరజ్ మునిరాజ్, శశాంక్ త్రివేది, హేమంగా టాకురియాలు ఉదయం పూజా కార్యక్రమాల్లో పాల్గొని, అమ్మవార్లను దర్శించుకున్నారు.

## బైపాస్ రోడ్డుల డివైడర్ ఎవెన్యూ ప్లాంటేషన్
# పనులను త్వరిగతిన పూర్తి చేయాలి

మొదటి పేజి తురువాయి..

డివైడర్ ఎవెన్యూ ప్లాంటేషన్‌కు పెద్ద మొక్కలను ఉపయోగించుకోవాలని అన్నారు. మొక్కలు నాటే సమయంలో మొక్కలకు సపోర్టుగా పోడవాటి కర్రను పాతాలన్నారు.డివైడర్ మద్యలో రెండు పెద్ద మొక్కల మధ్య పూలనిచ్చే చిన్న మొక్కలను నాటాలాన్నారు. హెచ్ఎండిఎ నుంచి వాటిని సమకూర్చుకోవాలన్నారు.ట్యాంకర్ సహాయంతో క్రమం తప్పకుండా నీటిని మొక్కలను అందివ్వాలన్నారు.సెంటర్ లైటింగ్ ఏర్పాటు చేయాలని అధికారులను అదేశించారు.

**పంచాయితీరాజ్ అతిథి గృహం గెస్ట్ హౌస్ అన్ని సదుపాయలు ఉండేలా చూడాలి:** త్వరలో జరగబోయే ఎన్నికలకు వచ్చే పరిశీలికుల కోసం పంచాయితీ రాజ్ అతిథి గృహంను అన్ని సదుపాయాలు ఉండేలా చూడాలన్నారు.గెస్ట్ హౌస్ అన్ని సూట్‌లలో టివి కంప్యూటర్ సిస్టిను గీజర్ ఫ్రీజ్ పర్నిచర్ ఉండేలా చూసుకోవాలన్నారు.ఇన్వర్టర్ సదుపాయం కల్పించాలని చెప్పారు.మ్యాన్ పవర్ గెస్ట్ హౌస్‌లో పెంచుకోవాలన్నారు.గెస్ట్ హౌస రెండో అంతస్తు నిర్మాణం చేపట్టాలని పంచాయితీ రాజ్ కార్యనిర్వహక ఇంజనీర్ సూర్య ప్రకాష్‌కు సూచించారు.ఈ కార్యక్రమంలో పంచాయితీరాజ్ ఇంజనీర్ సూర్య ప్రకాష్, మహమ్మద్ అయాజ్ తదితరులు పాల్గొన్నారు.



# పేదల అభ్యున్నతే సిఎం కెసిఆర్ లక్ష్యం

**జగిత్యాల ఎమ్మెల్యే**
**డా.సంజయ్ కుమార్**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



పేదల అభ్యున్నతే సిఎం కెసిఆర్ లక్ష్యమని,కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో రుణమాఫీ చేయడం లేదని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు.జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా ఆఫీసులో ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ మాట్లాడుతూ సీనియర్ లీడర్లు వక్రీకరించి మాట్లాడుతున్నారని,ప్రశ్నించే దాంట్లో నిజాలు కూడా ఉండాలె అని అన్నారు.ఆయన మాట్లాడిన మాటలు ఆయన స్థాయికి తగదు అని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని ఉద్దేశించి అన్నారు.అభ్యర్థి ప్రకటనతో పాటు బిఆర్ఎస్‌పార్టీ హైకమాండ్ అభ్యర్థులకు కోట్లు ఇచ్చారని ఆరోపణలు చేయడం బాధాకరమన్నారు.తమకు హైదరా బాద్‌లో ఆస్తులున్నాయి.వందల ఎకరాల భూమి ఉండే అన్ని తెలిసి జీవన్‌రెడ్డి అసత్యాలు మాట్లాడటం సరికాదని అన్నారు.పదిసార్లు పోటీ చేసింద్రు,ఎమ్మెల్యేగా ఓడిపోతే ఎమ్మెల్సీ గా పోటీ చేసింద్రు,ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికల్లో కోట్లు పెట్టి ఆడ్స్ ఎలా ఇచ్చారు.అంత మొత్తంలో డబ్బు మీకు ఎలా వచ్చింది.ఇందిరాగాంధీని తిట్టి రాజకీయాల్లోకి వచ్చిన విషయం అందరికి తెలుసన్నారు.ఇందిరాగాంధీ చనిపోయాక కాంగ్రెస్ పార్టీలో చేరి నీతిసూక్తులు వల్లించడమా ఎన్టీఆర్ బిక్షపెడితే నాదెండ్ల భాస్కరరావు చెంతన చేరింది నిజం కాదా అన్నారు.డబ్బులు లేకుండానే ఓట్లు అడిగిండ్ల డబ్బు ముట్టరు పైసలు ఇవ్వరా అంత సత్తే వంతులా మీరు మీ పార్టీ అని విమర్శించారు.మూడు గంటల ఉచిత కరెంటు ఇచ్చి ముప్పు తిప్పలు పెట్టిండ్లు,రుణమాఫీ వచ్చింది మిత్తికి పోయిందని అబద్దపు ప్రచారం మీకు రుణమాఫీ కాలేదా పత్రిక ముఖంగా ప్రకటిం చాలని అన్నారు.కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో రుణమాఫీ రైతుబంధు,రైతుభీమా ఉందా అని ప్రశ్నించారు.రోజు మీటింగ్‌లు పెట్టి ఆరోపణలు చేయడం ఆయన స్థాయికి కరెక్టు కాదని అన్నారు.మొన్న కూడా నర్సింగాపూర్‌లో మాస్టర్‌ప్లాన్‌ను రద్దు పరిచినా కూడా అబద్దాలు చెప్పూ ప్రజలను తప్పుద్రోవ పట్టిస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో అర్బన్ జెడ్పిటిసి మహేష్,మండల పార్టీ అధ్యక్షులు బాల ముకుందం,సీనియర్ నాయకులు దావ సురేష్,రౌతు గంగాధర్,ప్యాక్స్ చైర్మన్ మహిపాల్‌రెడ్డి,రైతు బంధు మండల కన్వీనర్ నక్కల రవీంధర్‌రెడ్డి,సర్పంచుల ఫోరం అధ్యక్షులు చెరుకు జాన్,సర్పంచ్ ప్రకాష్, మతిన్,నాయకులు,తదితరులు ఉన్నారు.

## ముందస్తుగా అరెస్టు చెయ్యడం తెలంగాణ ప్రభుత్వ పిరికి చర్య

చిగురుమామిడి, ప్రభాతవార్త



తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నెరవేర్చని కారణంగా వెంటనే అట్టి హామీలను అమలు చేయాలని డిమాండు చేస్తూ బీజేపి రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు కరీంనగర్ జిల్లా బీజేపి పార్టీ ఆధ్వర్యంలో తలపెట్టిన కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమానికి వెళుతున్నారనే సమాచారం తెలుసుకొని ముందస్తుగా చిగురుమామిడి మండల బీజేపీ నాయకులను శుక్రవారం రోజున పోలీసులచే అరెస్టు చేయించడం తెలంగాణ ప్రభుత్వ పిరికి చర్య అని అధ్యక్షుడు దుడ్డెల లక్ష్మీనారాయణ అన్నారు. అరెస్టు అయిన వారిలో మండల ప్రధాన కార్యదర్శి పైడిపెల్లి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కంది శంకర్, వివిధ హోదాల నాయకులు లోకిని ఆంజనేయులు, పడాల శ్రీనివాస్, నిమ్మ రమాకాంత్‌రెడ్డి, దొంత కరణాకర్, గందె చిరంజీవి, పెసరి హరీష్, సిద్దంకి అనిల్ తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే రసమయిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం


మానకొండూర్, ప్రభాతవార్త, ఆగస్టు 25 :



మానకొండూర్ నియోజకవర్గ దళిత ముద్దుబిడ్డ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్‌ను వరుసగా మూడోసారి భారీ మెజార్టీతో గెలిపించుంకుటామని వెల్ది గ్రామసర్పంచ్ రుద్రవరం లక్ష్మీసాయికుమార్ అన్నారు. మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌ను రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ముఖ్యమంత్రి కేసీఆర్ ఇటీవల ప్రకటించడంతో క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌ను శుక్రవారం గ్రామసర్పంచ్ లక్ష్మీసాయికుమార్, బిఆర్ఎస్ నాయకుడు ఎడ్ల కనకరెడ్డి, నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానం చేపట్టి శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా విశ్వ సంస్కృత భాష దినోత్సవం

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మెగా ప్లాంటే షన్ ఒక ్క రోజు కోటి మొక్కలు నాటే కార్యక్ర మంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మెగా ప్లాంటే షన్‌లో భాగంగా మెట్ పల్లి మున్సి పల్ అర్బన్ కాలనీలో 1000 మొక్కలు నాటేందుకు చేస్తున్న ఏర్పాట్లను మున్సిపల్ కమీషనర్ జగదీశ్వ ర్‌గౌడ్ శుక్రవారం పరిశీలించారు. ఈ మేరకు కమీషనర్ మాట్లాడుతూ కోరుట ్ల నియోజకవర్గ శాసన సభ్యులు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, మున్సి పల్ చైర్‌పర్స న్ రాణవేని సుజాత సత్యనారాయణ, వైస్‌చైర్మెన్ చంద్రశేఖర్‌రావు, కౌన్సి లర్‌లు, కో ఆప్షన్ సభ్యులు, మున్సి పల్ స్టాఫ్ ఆధ్వర్యంలో ఈనెల 26న ఉదయం 9గం.లకు అర్బన్ కాలనీలో మెగాప్లాం టేషన్ దశవనాలు మొక్కలు నాటేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి సానిటరి ఇన్స్ పెక్టర్ గుర్రం రత్నాకర్, ముజిబ్, హరితహారం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నేతల ముందస్తు అరెస్టు

వీణవంక, ప్రభాత వార్త:



రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలైన సంక్షేమ పథకాలను అమలు చేయక పోవడంతో బిజెపి రాష్ట్ర పార్టీ శుక్రవారం జిల్లా కలెక్టర్ ల ముట్టడికి ఆదేశించడంతో ముందస్తుగా శుక్రవారం ఉదయం బిజెపి నేతలైన అసెంబ్లీ కన్వీనర్ మాడ గౌతం రెడ్డి, మండల అధ్యక్షుడు ఆదిరెడ్డి, జిల్లా నేతలు ఎనగంటి శ్రీనివాస్, నరేష్, మారం తిరుపతి రెడ్డి, మాజీ సర్పంచ్ తిరుపతి రెడ్డి, విండో డైరెక్టర్ కొలిపాక తిరుమల, ఉప సర్పంచ్ పూదరి అనిల్ తో పాటు తదితరులను పోలీసులు అరెస్టు చేసి సాయంత్రం స్వంత పూచికత్తుపై విడుదల చేశారు.

## పన్నూరు గ్రామంలో జరుగుతున్న పనులను పరిశీలించిన డీపీఓ

రామగిరి-ప్రభాతవార్త



రామగిరి మండలం పన్నూరు గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులను శుక్రవారం డీపీఓ చంద్రమౌళి పరిశీలించారు.నూతనంగా నిర్మిస్తున్న గ్రామపంచాయతీ కార్యాలయం,పల్లె ప్రగతి పనులు,సెగ్రిగేషన్ షెడ్డు,సానిటేషన్ మొదలగు పనులను పరిశీలించారు.అదేవిధంగా సీజనల్ వ్యాదుల పట్ల అప్రమత్తంగా ఉండాలని,డెంగ్యూ కేసుల నివారణ కోసం డ్రైనేజిల్లో ఆయిల్ బాల్స్ మరియు ఫాగింగ్ స్ప్రే చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ అల్లం పద్మ తిరుపతి,ఎంపిఓ కాటం భాస్కర్,కార్యదర్శి పూరెళ్ళ ఆకాష్,సిబ్బంది పాల్గొన్నారు.

## రైతుల అభివృద్ధికే సహకార సంఘం కృషి

పెగడపల్లి - ప్రభాతవార్త :



రైతుల అభివృద్ధి కోసమే సహకార సంఘం ఎల్లవేళలా కృషి చేస్తుందని పెగడపల్లి సహకార సంఘం అధ్యక్షులు వోరుగంటి రమణరావు అన్నారు, సహకార సంఘం అవరణలో శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ రైతులకు కాలసిన ఎరువులను సరైన సమయంలో తక్కువ రేటుకు అందిస్తున్నామన్నారు. రైతులు ఎరువులు తీసువెళ్లప్పుడు రైతు ఆధార్, పాసుబుక్ జిరాక్స్ కాఫీలు, పోన్ నెంబరు ఇవ్వాలని రైతులను కోరారు. రైతులు పత్రాలు అందించనచో రైతులకు కావలసిన ఎరువులు నిలువ ఉంచుతామని అన్నారు, రెండు సంవత్స రాలలో కాంప్లెక్స్ భవనం నిర్మించుకున్నామని, ఏడు కోట్ల రుణాలు రైతులకు అంధించామన్నారు. రైతులు సహకార సంఘంలో ఫిక్స్ డిపాజిట్ చేసుకున్నచో బ్యాంకుల కన్న 1 శాతం ఎక్కువ వడ్డి ఇస్తామని తెలిపారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సంఘ అభివృద్ధికి ప్రతి ఒక్క రైతు సహకరించాలని కోరారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ మేరుగు శ్రీనివాస్, నాయకులు బొమ్మెన స్వామి, బోగ లక్ష్మీనారయణ, జానీ పాష, సంజీవరెడ్డి, పలుమారు విజయ్ యాదవ్, మడిగల తిరుపతి, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## .గ్రామ పంచాయతీ కార్యాలయ భవన నిర్మాణానికి భూమి పూజ

పాలకుర్తి, ప్రభాతవార్త.



మండలంలో గన్ శ్యాం దాస్ నగర్ గ్రామ పంచాయతీ నూతన భవన నిర్మాణానికి శుక్రవారం భూమి పూజ జరిగింది. ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నుంచి 20లక్షల రూపా యలతో నూతన భవన నిర్మాణాన్ని చేపట్టనున్నారు. ఇందుకు సంబంధించి సర్పంచ్ సూర సమ్మయ్య పాలక వర్గ సభ్యులతో కలిసి భూమి పూజ నిర్వహించారు. కన్నాల గ్రామ పంచాయతీకి అనుబంధంగా జిడి నగర్ ఉండేది. అయితే ఇటీవల కొత్తగా పంచాయతీలు ఏర్పడటంతో జిడినగర్ ప్రత్యేక గ్రామ పంచాయతీగా ఏర్పడింది. పంచాయతీ నూతనంగా ఏర్పడటంతో కార్యాలయంకు భవన నిర్మాణం ఇంత వరకు జరగలేదు. మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు విడుదల చేసిన ప్రత్యేక నిధులు 20లక్షల రూపాయలతో ఈ సందర్భంగా పనులు ప్రారంభించినట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సూర సునీత, కార్యదర్శి శ్రీనివాస్, ఎంపిటిసి బండారి శ్రీవాణి కిరణ్, ఎంపిఓ షబ్బీర్ పాషా, పాలక వర్గం సభ్యులు గౌరీ లలిత, మోహన్ కంకటి శ్రీనివాస్, ఓర్సు కొమురమ్మ, గండి కోట రజిత, భూపల్లి సాగర్, నంబయ్య, యూసుఫ్ బేగ్, సంపంగి కుమార్‌తోపాటు సింగల్ విండో డైరెక్టర్ శంకరమ్మ, కో ఆప్షన్ సభ్యులు భూమయ్య తదితరులున్నారు.

# సంక్షేమ పథకాలకు కేరాఫ్ బీఆర్ఎస్ పార్టీ

**ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు**

కోరుట్ల, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు కేరాఫ్‌గా బీఆర్ఎస్ పార్టీ నిలుస్తుందని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు అన్నారు. పట్టణంలోని కటుకం సంగయ్య ఫంక్షన్ హాల్లో వికలాంగులకు, బీడీ బేకేదారులకు ప్రొసిడింగ్ పేపర్స్ శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో ఉన్న ప్రతి ఇంటికి ఏదో ఒక సంక్షేమ రూప పథకంలో వర్తిస్తుందన్నారు. బీడీ పెన్షన్లు ఇచ్చే ఏకైక రాష్ట్రం, బేకేదారులకు కూడా పెన్షన్లు అందిస్తున్న రాష్ట్రం తెలంగాణ అన్నారు. వికలాంగులకు రూ. 3016 పెన్షన్‌లను 4016కు పెంచుతూ ఎంతో గౌరవంగా అందిస్తుందన్నారు. తెలంగాణలో అత్యధిక సీయం రిలీఫ్ ఫండ్‌లు, కళ్యాణలక్ష్మీలు పొందుతున్న నియోజకవర్గం కోరుట్ల నియోజకవర్గమన్నారు. కోరుట్ల నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామని, రాబోయే ఎన్నికల్లో తన తనయుడు కల్వకుంట్ల సంజయ్‌కుమార్ ఎన్నికల్లో పోటీ చేస్తున్నారని, ఆయనను ఆశీర్వదించాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మున్సిపల్ చైర్మన్‌లు, వైస్ చైర్మెన్‌లు, ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, పట్టణ, మండలాధ్యక్షులు, ఆయా వార్డుల కౌన్సిలర్లు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కనుల పండువగా వరలక్ష్మీ వ్రతాలు

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని ఆదర్శనగర్‌లోని శ్రీఅష్టలక్ష్మీ సమేత శ్రీలక్ష్మీ నారాయణస్వామి ఆలయంలో శ్రావణ మాసం రెండవ శుక్రవారం సందర్భంగా సామూహిక వరలక్ష్మీ వ్రతాలు కనుల పండవగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకార్చనలు చేపట్టారు. పట్టణంలోని పలువురు మహిళలు తమ ఇండల్లో వరలక్ష్మీ వ్రతాలు చేపట్టి, ముత్తైదువులకు వాయినాలు ఇచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు బూరుగు రామస్వామి, నిర్వాహకులు ఎలిశెట్టి భూంరెడ్డి, అంజయ్య, గంగాధర్, వెంకట్రాములు, రమణ, గంగాధర్, వెంకటేశ్వర్‌రావు, మహేష్, రమేష్, కిరణ్, భూమయ్య, శ్రీనివాస్, పురుషోత్తం, అర్చకులు మధుసూదనాచారి, ప్రాద్, శ్రీనివాస్ కిశోర్, కృష్ణచంద్ర భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

**భారతీయ సంఘం ఆధ్వర్యంలో...**

శ్రావణమాసం సందర్భంగా శ్రీరామేశ్వరాలయం భారతీయ సంఘం కల్వగడ్డ ఆధ్వర్యంలో అర్చకులు పాలెపు రాజేశ్వర్‌శర్మ వైదిక నిర్వాహణలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు సంబు అంబరీష్, ఎంబేరి సత్యనారాయణ, ఎడెల్లి ఈశ్వర్, రంజిత్, హర్షవర్ధన్, శ్రీకాంత్, ఆకాశ్, రఘు తదితరులు పాల్గొన్నారు.

**శ్రీదుర్గామాతాలయంలో...**

శ్రావణ మాస శుక్రవారం సందర్భంగా పట్టణంలోని కళాశాల గ్రౌండ్ వద్ద గల శ్రీదుర్గామాతాలయంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పెండెం గణేష్, భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

రాయికల్, ప్రభాతవార్త



మండలంలోని మైతాపూర్ గ్రామానికి చెందిన భారతీయ జనతా పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు దుంపల రాజరెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. కాగా ఆయన కుటుంబానికి అరవింద్ ధర్మపురి ఫౌండేషన్ బూత్ స్థాయి సభ్యులు సంక్షేమ నిధి నుండి రూ. 1లక్ష చెక్కును రాజరెడ్డి భార్య దుంపల లలితక అందించారు. సంక్షేమ నిధి రావడానికి సహకరించిన మండలాధ్యక్షుడు అన్నవేని వేణుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ యువమోర్చా మండలాధ్యక్షుడు, ఎంపీటీసీ రాజనాల మధుకుమార్, రామాజీపేట్ ఎంపీటీసీ ఆకుల మహేష్, ఐటి సెల్ మండల కన్వీనర్ శ్రీనివాస్, రామాజీపేట్ గ్రామ శాఖ అధ్యక్షుడు చిలువేరి నాగరాజు, నాయకులు ఎనుగందుల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం

కోరుట్ల, ప్రభాతవార్త



రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కోరుట్ల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేస్తామని టీపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్‌రావు అన్నారు. పట్టణంలోని ఐబి గెస్ట్ హౌజ్ నుండి గడప గడపకు కాంగ్రెస్‌పార్టీ అనే నినాదంతో ఇంటింటికి వెళ్లి సమస్యలు, బాధలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో విజయం సాధించి కోరుట్ల నియోజకవర్గాన్ని సర్వాంగసుందరంగా తీర్చిదిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏఆర్.అక్బర్‌తో పాటూ పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎంపీ ధర్మపురి అరవింద్ జన్మదిన వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో ఇందూరి పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బర్త్‌డే కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. సురభి నవీన్ మాట్లాడుతూ ఎంపీ అరవింద్ ఎలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని దేవున్ని ప్రార్థిస్తున్నామన్నారు. రాబోయే ఎన్నికల్లో ఎంపీ మరో మారు అఖండ విజయం సాధించాలని కోరుకుంటున్నామన్నారు. భారతీయ జనతా యువమోర్చా దేశానికి భారతీయ జనతా పార్టీకి వెన్నుముకని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మోరపల్లి సత్యనారాయణ, అసెంబ్లీ కన్వీనర్ సుఖేందర్‌గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి తిరుమలవాసు, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సోరుపాక రమేష్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు కొక్కుల గంగాధర్, జిల్లా కార్యవర్గ సభ్యులు సుదవేని మహేష్‌గౌడ్, కౌన్సిలర్ మాడవేని నరేష్, పట్టణాధ్యక్ష, కార్యదర్శులు దాసరి రాజశేఖర్, మొలుమూరి రాజమురళి, పోతుగంటి శ్రీనివాస్, బీజేవైయం జిల్లా కార్యదర్శి సాడిగె మహేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు చెట్‌పల్లి సాగర్, బీజేవైయం అధ్యక్షుడు కలాల సాయిచందు, ప్రధాన కార్యదర్శి గోనెల రాజశేఖర్, నవీన్, సాయి, సంతోష్, శ్రీనివాస్, సాయికృష్ణ, ప్రశాంత్, వెంకటసాయి, నవీన్, రంజిత్, వెంకటేష్, వెంకటి, రమణ, శివ, లవన్, శివ తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త



## ఉచిత మధుమేహ వ్యాధి నిర్ధారణ పరీక్షలు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



పట్టణంలోని లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల ఆధ్వర్యంలో స్థానిక రైల్వే స్టేషన్ వద్ద ఉచిత మధుమేహ వ్యాధి నిర్ధారణ పరీక్షలు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు వనపర్తి చంద్రమోహన్ మాట్లాడుతూ మధుమేహం వల్ల అనేక దుష్పరిణామాలు ఉంటాయని, వ్యాధిని గుర్తించి మందులు వాడితే ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మోర బద్రేశం, క్లబ్ నాయకులు గంధ్ర దిలీప్‌రావు, కుందారపు మహేందర్, అనంత కృష్ణప్రసాద్, అన్నం అనీల్, పోతని ప్రవీణ్, చౌకి రమేష్, తుమ్మనపల్లి సత్యనారాయణ, పడాల నారాయణ, పొలాస రవీందర్, జక్కని ధనుంజయ్, గాజెంగి భూషణ్, పిడుగు గుణాకర్‌రెడ్డి, నల్ల గంగాదర్ తదితరులు పాల్గొన్నారు.

## యాదవులకు గొర్రెల పంపిణీ

కథలాపూర్, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మండల కేంద్రానికి 12యూనిట్ల గొర్రెలు మంజూరైనట్లు జడ్పీటీసీ నాగం భూమయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన యాదవులకు 12యూనిట్ల గొర్రెలను అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అధికారులు, మార్కెట కమిటీ మాజీ చైర్మెన్ నాగేశ్వర్‌రావు, మల్లేష్, మల్లయ్య, యాదవ సంఘ నాయకులు పాల్గొన్నారు.

## సేవాలాల్ మహారాజ్ ఆలయవిగ్రహాలకు ఆర్థికసాయం

కథలాపూర్, ప్రభాతవార్త



మండలంలోని రాజారాం తాండ గ్రామంలో సద్గురు శ్రీశ్రీశ్రీ సేవాలాల్ మహారాజ్, జగదాంబ మేరిమా యాడి విగ్రహాలకు మండలంలోని చింతకుంట గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ బైరదేవ్ యాదవ్, సర్పంచ్ బైర హేమలతమల్లేశంలు రూ. లక్ష 21వేల 116ల ఆర్థిక సహాయం అందజేశారు. ఆర్థిక సహాయానికి ముందుకు వచ్చిన వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## పార్లమెంట్ భవనానికి గాంధీజీ పేరు పెట్టాలి

కోరుట్ల, ప్రభాతవార్త

పార్లమెంట్ నూతన భవనానికి భారత దేశ స్వాతంత్ర్య సమరయోధుడు, జాతిపిత మహాత్మ గాంధీజీ పేరు పెట్టాలని ఆర్యవైశ్య సంఘ జిల్లా అధ్యక్షుడు కొత్త సురేష్ పిలుపు మేరకు పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో తహశీల్దార్‌కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. జిల్లా అధ్యక్షుడు కొత్త సురేష్, పట్టణాధ్యక్షుడు కొత్త సుధీర్, మాజీ అధ్యక్షుడు మంచాల జగన్, నీలి మధు, జగిత్యాల జిల్లా పీఆర్ఓ అల్లాడి మహేష్, కోశాధికారులు కోటగిరి చంద్రపాల్, ఉత్తూరు మారుతి, శ్రీపతి సోమశేఖర్, మాజీ ఆలయ చైర్మెన్ పొద్దుటూరి జలేందర్, మాజీ కార్యదర్శులు పడిగెల శ్రీనివాస్, చిదురాల వినోద్, ముక్క రాజు, నీలి శ్రీనివాస్, నవీన్ పాల్గొన్నారు.

# రాష్ట్రంలో విద్యా వ్యవస్థ నిర్వీర్యం

**- విద్యార్థుల భవిష్యత్తుతో సిఎం కెసిఆర్ చెలగాటం**

**- 22 వేల ఉపాధ్యాయ ఖాళీలన్ని తక్షణమే భర్తీ చేయాలి**

**- పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి**



జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :

రాష్ట్రంలో విద్యార్థుల భవిష్యత్తుతో సిఎం కెసిఆర్ చెలగాటం ఆడుతున్నారు, రాష్ట్రంలో 33 జిల్లాలో కేవలం నలుగురే రెగ్యులర్ డిఈవోలు, డిప్యూటీ డిఈవో, ఎంఈవో పోస్టులన్నీ ఖాళీలు ఉన్నాయని, ఉపాధ్యాయుల ఖాళీల భర్తీపై సిఎంకు చిత్తశుద్ధి కరువు, ప్రాథమిక విద్య నిర్వీర్యం చేశారని, 22 వేల ఉపాద్యాయ ఖాళీలన్నీ తక్షణమే భర్తీ చేయాలని, విద్యా బోధనకు ఆటంకం కలుగకుండా విద్యా వాలంటీర్లను నియమించాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇంధిరాభవన్‌లో శుక్రవారం పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని ఉపాధ్యాయ పోస్టులు అన్ని భర్తీ చేయాలని సిఎం కెసిఆర్‌కు తెలంగాణర రాష్ట్ర ఉద్యమం నిరుద్యోగులు, విద్యార్థులు, రాష్ట్ర ఏర్పాటుతో సమాన విద్య అవకాశాలు లభిస్తాయని, నిరుద్యోగ యువ తకు స్థానికంగా ఉద్యోగ అవకాశాలు లబిస్తాయని భావిస్తే నిరాశే ఎదురైంద న్నారు. తొమ్మిదిన్నర ఏళ్లుగా ఏ మేరకు ఉద్యమ ఆకాంక్షలు నెరవేరాయో ఆత్మ పరిశీలన చేసుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఆంగ్ల మాధ్యమంలో అందరికీ సమాన విద్య లభిస్తుంది అనేది ప్రకటనలకే పరిమితం అయిందన్నారు. పాఠశాలల్లో మౌలిక వసతులు కరువై, కనీసం ఊడ్చేవాళ్లు కూడా లేరన్నారు. పాఠశాలల్లో స్కావెంజెర్లను తొలగించడంతో విద్యార్థులే మరుగుదొడ్లు శుభ్రం చేసుకోవాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఏటా విద్యార్థులు చేరిక తగ్గుతోందని, గతేడాది విద్యార్థుల సంఖ్య 23 లక్షల నుండి ఈ ఏడాది 21 లక్షలకు తగ్గిపోయిందన్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 22 వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయకపోవడంతో విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలకు వెళ్లేందుకు ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని అన్నారు. రాష్ట్రంలోని 33 జిల్లాల్లో కేవలం నలుగురు మాత్రమే రెగ్యులర్ డిఈవోలు పని చేస్తుండటం విద్యా వ్యవస్థపై ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని విమర్శించారు. రాష్ట్రంలో అన్ని డిప్యూటీ డిఈవో పోస్టులు, ఎంఈవో పోస్టులు ఖాళీలు ఉన్నాయన్నారు. ప్రధానోపాధ్యాయులు ఎంఈవోలుగా అదనపు బాధ్యతలు నిర్వహిస్తు న్నారన్నారు. ఉపాధ్యాయ ఖాళీలు భర్తీ చేయకుండా ప్రాథమిక విద్యను నిర్వీర్యం చేస్తున్నారని ధ్వజమెత్తారన్నారు. ఉన్నత స్థాయి విద్యా ప్రైవేట్ విశ్వ విద్యాలయాలకు అప్పగించారన్నారు. ప్రైవేట్ విశ్వ విద్యాలయాల్లో కేవలం 25 శాతం కేటాయించి 75 శాతం సామాజిక రిజర్వేషన్ అమలు చేయకపోవడంతో స్థానికత ఆధారంగా కొనసాగిన తెలంగాణ ఉద్యమ లక్ష్యం నీరుగారుతోందన్నారు. రాష్ట్రంలో టెట్ అర్హత సాధించిన నిరుద్యోగులు సుమారు 4 లక్షల మంది ఉన్నారన్నారు. రాష్ట్రంలో 22 వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఉపాధ్యాయ పోస్టులు చేయడంలో చిత్తశుద్ధి ఎందుకు చూపడం లేదని ప్రశ్నించారు. గురుకుల పాఠశాలలను 1983 లోఆరంభించామని గుర్తు చేశారన్నారు. మోడల్ స్కూల్, కస్తూర్బా పాఠశాల ఏర్పాటు చేసినామని, విద్యా వాలంటీర్‌ను కొనసాగించాలన్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులన్నీ భర్తీచేసే ప్రక్రియ ప్రారంభించాలని అన్నారు. ఈ సమావేశంలో పిసిసి ప్రచార కమిటీ సభ్యులు గిరి నాగభూషణం, బండ శంకర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కల్లెపల్లి దుర్గయ్య, మాజీ కౌన్సిలర్ గాజుల రాజేంధర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గాజంగి నందయ్య, జగిత్యాల రూరల్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జున్ను రాజేంధర్, జిల్లా కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు సిరాజోద్దిన్ మన్సూర్, పిసిసి ఎన్ఆర్ఐ సెల్ కన్వీనర్ చాంద్‌పాషా, సారంగాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండ్ర రాంచంద్రారెడ్డి, చందా కిషన్, మామిడిపల్లి మహిపాల్, మనోహర్ పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :



జగిత్యాల రూరల్ మండల లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన వెలమ మల్లారెడ్డి తండ్రి సత్తన్న అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. వెంట సర్పంచ్ చెరుకు జాన్, నాయకులు లక్ష్మణ్, ఏనుగు లక్ష్మారెడ్డి, పుదరి గంగారెడ్డి, గంగారెడ్డి, నక్క ఇంద్రయ్య, నరేష్, తదితరులు పాల్గొన్నారు. జగిత్యాల పట్టణంలో జగిత్యాల పట్టణ 14వ వార్డు యూత్ నాయకులు కొత్తపెల్లి గంగాధర్, మల్లేష్ తల్లి దేవమ్మ అనారోగ్యంతో మరణించగా, 46వ వార్డు యూత్ నాయకులు అంగడి మఠం సాయి అత్తమ్మ అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. వెంట కౌన్సిలర్ కూతురు పద్మ, కూతురు రాజేష్, నాయకులు కూతురు శేఖర్, గాజుల శ్రీనివాస్, లింగారెడ్డి, ప్రశాంత్, శ్రీను, మల్లేష్, నర్సయ్య, తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యేనుకలిసిన అడిషనల్ డిఆర్డీఏ

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :



జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్ లో డిఆర్డీఏగా పూర్తి అదనపు బాధ్యతలు స్వీకరించిన అడిషనల్ డిఆర్డీఏ నరేష్, ఎమ్మెల్యే డా. సంజయ్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

## ఈనెల 26,27న ఈశా గ్రామోత్సవం

మానకొండూర్, ప్రభాతవార్త, ఆగస్టు 25 :



మానకొండూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో ఈనెల 26, 27న ఈషా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేరిట గ్రామీణ భారత క్రీడా సంస్కృతి ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఈశా వాలంటరీ జివి. మమత తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించే క్రీడామైదానాన్ని ఈశా వాలంటరీ జివి. మమత ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈశా గ్రామోత్సవంలో 8మండలాలకు సంబంధించిన క్రీడాకారులు పాల్గొనున్నట్లు తెలిపారు. పురుషులకు వాలిబాల్, మహిళలకు త్రోబాల్ క్రీడాకారులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈశా గ్రామోత్సవంలో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ప్రధానోపాధ్యాయులు డి. శ్రీనివాస్, వ్యాయామ ఉపాధ్యాయ జిల్లా అధ్యక్షుడు అంతడుపుల శ్రీనివాస్, కనకం సమ్మయ్య, గూడూరి మమత, జక్కని శ్రావణ్, జన్నవరం దినేష్, సందేరి సుశాంత్, నాగరాజు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## పాడి కౌశిక్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలవాలని ఓ వీరాభిమాని పాదయాత్ర

వీణవంక, ప్రభాత వార్త:



రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ఇంటింటికి వెళ్ళి అందిస్తూ గత నాయకుల వలె కాకుండా నియోజకవర్గంలో ఆదర్శంగా నిలుస్తున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ హుజురాబాద్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి అధిక మెజార్టీతో గెలవాలని వీరాభిమాని మండలంలోని లస్మక్కపల్లి ఉప సర్పంచ్, వీణవంక మండల ఉప సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ శుక్రవారం వీణవంక మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర దేవాలయంలోని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, శ్రీనివాస్ లు మాట్లాడుతూ.... ప్రభుత్వ విప్, నియోజకవర్గ ఇంచార్జీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత ప్రజా సంక్షేమ పథకాలు అందించడంలో చేరువవుతూ అభివృద్ధి పనులు నిధుల మంజూరిలో దూసుకుపోతున్న మన అభ్యర్థిని ప్రజలు గెలిపించాలని కోరారు. ఈ పాదయాత్ర ఇల్లందకుంట మండలంలోని సీతారామచంద్రదేవాలయం వరకు కొనసాగుతుందని తెలిపారు. అనంతరం పాదయాత్రను ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, జడ్పిటిసి వనమాల సాధవ రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు రఘుపాల్ రెడ్డి, మాజీ విండో ఛైర్మన్ గంగాడి తిరుపతి రెడ్డి లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త



## వెనుకబడిన వర్గాల స్ఫూర్తి ప్రధాత బిపి మండల్

జగిత్యాల టౌన్, ప్రభాతవార్త :



వెనుకబడిన వర్గాల స్ఫూర్తి ప్రధాత బిందేశ్వరి ప్రసాద్ మండల్ అని బిసి సంక్షేమ సంఘం నాయకులు ఆయన సేవలను స్మరించుకున్నారు. మండల్ 105 జయంతి సందర్భంగా చైతన్య జూనియర్ కళాశాలలో జగిత్యాల బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మండల్ జయంతి నిర్వహించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ తన 23వ యేటా జిల్లా కౌన్సిల్‌కి ఎన్నికయ్యాడు. మాదేవుర డివిజన్‌లో జీతం తీసుకోకుండా జ్యూడిషియల్ మేజిస్ట్రేట్‌గా పని చేశాడు. అతని రాజకీయ జీవితం భారత జాతీయ కాంగ్రెస్‌తో మొదలైంది. 1952లో మొదటిసారి బీహార్ అసెంబ్లీకి శాసనసభ్యునిగా ఎన్నికయ్యాడు. అధికార పక్షంలో ఉండి బీహార్‌లోని బలహీన వర్గాల కుర్మలపై అగ్రవర్ణ రాజపుత్రులు దాడి చేయడాన్ని నిరసించాడు. రాష్ట్ర నిర్వాహక కార్యదర్శి చింతల గంగాధర్ మాట్లాడుతూ సమాజంలో బిసిలు ఎదుర్కొంటున్న వివక్షతను ఎదురించి ముఖ్యమంత్రి పీఠాన్ని సైతం వదులకున్న వెనుకబడిన వర్గాల పక్షపాతి ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చింతల గంగాధర్, సహా కార్యనిర్వాహక కార్యదర్శి అలిశెట్టి ఈశ్వరయ్య, బిసి సంక్షేమ సంఘం జిల్లా నాయకులు పిల్లి బాలకృష్ణ, బిసి సంక్షేమ విద్యార్థి సంఘం నాయకులు రాహుల్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వరలక్ష్మి వ్రతాలు

జగిత్యాల అర్బన్, ప్రభాతవార్త :



వరలక్ష్మి వ్రతం సందర్భంగా శుక్రవారం మహిళలు ఇంటి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి వరలక్ష్మి వ్రతాలు చేయడంతో పాటు దేవాలయంలో మొక్కులు చెల్లించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అలాగే జెడ్పి క్యాంపు కార్యాలయంలో మహిళలకు పసుపు కుంకుమ వాయినాలను ఇచ్చిన జిల్లా జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలకు సౌభాగ్యాన్ని ఐశ్వర్యాన్ని ఇచ్చే ఏకైక పండుగ వరలక్ష్మీపథకం, మహాలక్ష్మి అష్టవిధ రూపాలతో సర్వ మానవాళి కోరికలు తీరుస్తూ ఎల్లవేళలా రక్షిస్తుంది. అష్టలక్ష్మ్యల్లో వరలక్ష్మికి ఓ ప్రత్యేకత ఉంది. మిగితా లక్ష్మిల కంటే వరలక్ష్మిని పూజించడం చాలా శ్రేష్టమని పండితులు చెబుతారు. ఆ వరలక్ష్మి దేవి కృపాకటాక్షాలు జిల్లా ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని, ప్రజలకు సకల సౌభాగ్యాలు కలగాలని కోరుకుంటూ అందరికీ వరలక్ష్మి వ్రత పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి


జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :

అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని, జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల పట్టణ ఓల్డ్ హై స్కూల్‌లో మన బస్తీ మన బడి కార్యక్రమంలో భాగంగా 1 కోటి 60 లక్షలతో నిర్మిస్తున్న అదనపు తరగతి గదుల నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. అనంతరం మాట్లాడుతూ 7200 కోట్లతో 9 వేల పాఠశాలలో మౌలిక వసతుల కల్పన చేపట్టడం జరిగింది అని, 60 శాతం విద్యార్థులు మొదటి దశ పాటశాలలో విద్యను అభ్యసిస్తున్నారని అన్నారు. వెంట డిఈవో జగన్‌మోహన్‌రెడ్డి, చైర్మన్ గోలి శ్రీనివాస్, చుక్క నవీన్ తదితరులు ఉన్నారు.

# యువకుని మెడలో చెప్పుల దండ... సోషల్ మీడియాలో వీడియో వైరల్

ఇబ్రహీంపట్నం – ప్రభాతవార్త :

యువతి గురించి సోషల్ మీడియాలో అసభ్యకరమైన పోస్ట్ పెట్టినందుకు కుల సంఘం ఆధ్వర్యంలో ఓ యువకుడికి దేహ శుద్ధి చేసి చెప్పుల దండ మెడలో వేసి తాను అసభ్యకరమైన పోస్ట్ పెట్టి తప్పు చేశానని మన్నించాలని వేడుకుంటుండగా వీడియో తీసి అదే యువకునితో గ్రామంలోని వాట్సాప్ గ్రూప్‌లో వేయించగా వీడియో గ్రామంలో వైరల్ అవుతున్న విషయం అలస్యంగా వెలుగు చూసింది. ఎస్సై ఉమాసాగర్, గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం గోధూర్ గ్రామానికి చెందిన సల్ల శ్రీనివాస్ అనే వ్యక్తి గత పదిరోజుల క్రితం అతని వాట్సాప్ స్టేటస్‌లో వరుసకు బావ అయినటు వంటి బైరీ శ్రీనివాస్ కుటుంబ సభ్యుల్లో ఒకరిపై అసభ్యకరమైన స్టేటస్ పెట్టాడు. ఈ విషయమై బైరి శ్రీనివాస్‌ను కుల సంఘం సభ్యుల ఆధ్వర్యంలో కుల సంఘం సభ్యుల ఆధ్వర్యంలో పెద్ద మనుషుల సమక్షంలో పంచాయితీకి పిలిచి సల్ల శ్రీనివాస్‌పై దాడి చేసి అతని మెడలో చెప్పుల దండ వేసి ఆర్థిక ఇబ్బందుల కారణంగా తన బావ అయన బైరి శ్రీనివాస్‌ను డబ్బులు అడిగానని అందుకు ఆయన నిరాకరించడంతో కక్షపూరితంగా తప్పుడు పోస్ట్ చేశానని తనను మన్నించాలని కోరుతుండగా వీడియో తీశారు. తీసిన వీడియోను సల్ల శ్రీనివాస్ చేతనే గ్రామంలోని వివిధ గ్రూప్‌లలో పోస్ట్ చేయించి వాట్సాప్ ఆడ్మిన్ ఎవరూ కూడా దయచేసి ఇట్టి పోస్టన డిలిట్ చేయవద్దు అంటూ పెట్టించారు. వారం రోజుల క్రితం జరిగిన ఈ సంఘటనకు సంబంధించిన వీడియో ఇంకా సెల్‌ఫోన్‌లలో చెక్కర్లు కొడుతుంది. ఈవిషయం తెలుసుకున్న పోలీసులు బైరి శ్రీనివాస్‌తో పాటు కుటుంబ సభ్యులు, వాట్సాప్ ఆడ్మిన్‌లపై కేసు నమోదు చేశారు. అయితే ఇంతవరకు బాగానే ఉన్న సల్ల శ్రీనివాస్ వీడియోను వివిధ వాట్సాప్ గ్రూప్‌లలో పోస్ట్ చేస్తూ అడ్మిన్‌లు ఎవరూ దయచేసి డిలిట్ చేయవద్దని పోస్ట్ చేయగా పోలీసులు ఆడ్మిన్‌లపై సైతం కేసు నమోదు చేశారు కానీ పంచాయితీకి పిలిచి దాడి చేసి మెడలో చెప్పులు దండ వేసి వీడియో తీసేందుకు కారకులైన సంఘం పెద్ద మనుషులు, సంఘ సభ్యులపై పోలీసులు కేసు నమోదు చేయకపోవడం గమనర్హం. సంబంధితా శాఖ ఉన్నతాధికారులు స్పందించి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా సంఘం పెద్ద మనుషులు, సంఘ సభ్యులపై కూడా కేసు నమోదు చేయాలని గ్రామంలో చర్చించు కుంటున్నారు. ఈ విషయమై ఎస్సై ఉమా సాగర్‌ను 'ప్రభాతవార్త' వివరణ కోరగా సంఘటన జరిగిన విషయం వాస్తవమేనని బాధితుడి ఫిర్యాదు మేరకు బైరి శ్రీనివాస్ కుటుంబ సభ్యులపై, వాట్సాప్ అడ్మిన్‌లపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.



# డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే అభివృద్ధి

## -మహారాష్ట్ర యూవత్ మాల్ ఎమ్మెల్యే మధుకర్

మెట్‌పల్లి రూరల్ – ప్రభాతవార్త :

డబుల్ ఇంజిన్ సర్కార్‌తోనే అభివృద్ధి సాధ్యమని మహరాష్ట్ర యావత్ మాల్ ఎమ్మెల్యే మదన్ ఎర్వార్ తెలిపారు. శుక్రవారం మెట్‌పల్లి పట్టణంలో నిర్వహించిన ఎమ్మెల్యే ప్రవాస్ యోజనకార్యక్రమానికి హాజరై మాట్లాడుతూ బిజెపి శ్రేణులకు, కార్యకర్తలకు దిశనిర్దేశం చేశారు. భారతదేశంలో నీతి నిజాయితిగా పరిపాలించే పార్టీ బిజెపి పార్టీ అని, గత 9సం.ల కాలంలో మోడీ భారతదేశాన్ని ప్రపంచంలో 5వ స్థానంలో నిలిపారాని గుర్తుకు చేశారు. ప్రతి బిజెపి కార్యకర్త బిజెపి గెలుపు దిశగా కృషి చేస్తూ బిజెపి సంక్షేమ పథకాలను గురించి వివరిస్తూ ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. బిఆర్ఎస్ పాలనలో కోరుట్ల నియోజకవర్గంలో ఎక్కడ అభివృద్ధి జరగలేదని బిజెపితోనే అభివృద్ధి సాధ్యమని రాబోయే ఎన్నికల్లో కోరుట్ల నియోజకవర్గంలో బిజెపి జెండా ఎగురవేసే దిశగా కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి, బిజెవైఎం సీనియర్ నాయకులు సురభి నవీన్‌కుమార్, సాంబారి ప్రభాకర్, జెఎన్.సునీత వెంకట్, యాదగిరిబాబు, కుడుకుల రఘు, ఆర్మూర్ రంజిత్, మద్దెల



లావణ్య, సౌజన్య, సునీత, బొడ్ల నాగేష్, ఆనంద్, అనిల్‌గౌడ్, కలిగోట శ్రీకాంత్, క్రాంతి మంచాల శివ, ఆకుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# పద్మకవి వెంకట్‌కు అంతర్జాల అంతర్జాతీయ సాహిత్య ప్రశంసపత్రం

మెట్‌పల్లి రూరల్ – ప్రభాతవార్త :

మండలంలోని పెద్దాపూర్ తెలంగాణ రాష్ట్ర గురుకుల బాలుర విద్యాలయము, జూనియర్ కళాశాలకు చెందిన ప్రముఖ పద్మకవి, మల్లినాథసూరి కళాపీఠం జాతీయ కార్య నిర్వహక అధ్యక్షుడు, కవియాత్ర రాష్ట్ర వాఖ్యాత బి.వెంకట్‌కు కవిసేన, కవిస్వరం తిరంగా కవితిరంగా అను అంతర్జాల అంతర్జాతీయ ఈ కవి సమ్మెళన పద్మ సాహిత్య ప్రశంసాపత్రం లభించింది. శుక్రవారం జరిగిన అంతర్జాల కవి సమ్మెళనములో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, జానపద అకాడమీ తొలి అధ్యక్షుడు కళారత్న పొట్లూరి హరికృష్ణ వెంకట్‌ను అభినందిస్తూ, ప్రశంసాపత్రమును వాట్సాప్ ద్వారా పంపారు. వెంకట్ శాంతి, సహనం, సమృద్ధి కలయికలో సందేశాత్మక త్రివర్ణ జాతీయ పతాకం క్రాంతిపథమై-చైతన్యవంతమై, ప్రగతికి-ధర్మానికి చిహ్నామైన ఆశోకచక్రములో రెపరెపలాడే జాతీయ జెండాకు జేజేలు పలుకుతూ- తిరంగా- కవితపరంగా ఈ కవి సమ్మెళ నములో దేశ సంస్కృతి సాంప్రదా యాలను, సమరయోధుల ఖ్యాతిని, త్యాగనిరతిని ఇనుమడింపజేసేలా, సమాజంలో మానవీయ విలువలను తన పద్యాల్లో అవిష్కరించి పద్యాలను మధురమైన కంఠస్వరముతో ఆలపించారు. ఇందుకుగాను పద్యకవి బి.వెంకట్‌ను అభినందించి ఈ ప్రశంసాపత్రమును అందజేశారు.కాగా ప్రిన్సిపాల్ విద్యాసాగర్, అధ్యాపకబృందం, కవులు, తదితరులు వెంకట్‌కు శుభాకాంక్షలు తెలిపి ఫోన్ ద్వారా అభినందించారు.

# అంతిమ యాత్రలో పాల్గొన్న కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి

మెట్‌పల్లి రూరల్ – ప్రభాతవార్త :



మెట్‌పల్లి పట్ట ణంలో గుజ్జెటి రాజ్‌భాయ్ శుక్ర వారం ఆనారో గ్యంతో మృతి చెం దగా మృతదేహా నికి కాంగ్రెస్ సీని యర్ నాయ కుడు జువ్వాడి కృష్ణారావు పూల మాల వేసి నివాళులర్పించా రు. అనంతరం మెట్‌పల్లి మండలంలోని వెంపేట్ గ్రామానికి చెందిన రాంచంద్రరెడ్డి బేహరెన్‌లో మృతి చెందగా వారి మృతదేహానికి కాంగ్రెస్ నాయకుడు జువ్వాడి కృష్ణరావు పూలమాల వేసి నివాళులర్పించి అంతిమయాత్రలో పాల్గొన్నారు. వారి వెంట కాంగ్రెస్ నాయకులు కొమొరెడ్డి లింగారెడ్డి, మండలాధ్యక్షుడు అంజిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేందర్‌రెడ్డి పట్టణాధ్యక్షుడు జెట్టి లింగం, కొత్తపల్లి రాజరెడ్డి, యువజన కాంగ్రెస్ మండలాధ్యక్షుడు అల్లూరి నరేంధర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పిజీ విద్యార్థుల అభినందన సభ

మెట్‌పల్లి టౌన్ – ప్రభాతవార్త :



మెట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పిజి విద్యా ర్థులకు అభినందన సభ కార్యక్రమం గురువారం సాయంత్రం జరిగింది. ఈ కార్య క్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.బూర్ల చంద్రశేఖర్‌రావు, సహాయ ఆచార్యులు వెంకయ్య, రాజేంధర్, లెక్చరర్లు మనోజ్‌కుమార్, మధు, గట్టయ్య, అంజయ్య, గణేష్ తదితరులు పాల్గొన్నారు. ఈమేరకు కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మెట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదివిన విద్యార్థులు ఇటీవలే పిజి పరీక్ష లకు హజరయ్యారాని దాంట్లో భాగంగా వివిధ సబ్జెక్టులలో మంచి ర్యాంక్‌లు సాధించడం అభినందనీయమని తెలిపారు. భవిష్యత్‌లో మెట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల పేరు ప్రఖ్యాతులను నలువైపులా విస్తరింజేయాలని ప్రిన్సిపాల్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పిజీ ప్రవేశ పరీక్షలో ర్యాంక్‌లు పొందిన విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేసి మనస్పూర్తిగా అభినందించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కళాశాల భోదన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త



# కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట తప్పదు

ముస్తాబాద్, ప్రభాతవార్త.



మండలంలోని గోపాల్‌పల్లె, రాంరెడ్డి పల్లె గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్ల బాల్ రెడ్డి ఆధ్వర్యంలో జెండా పండుగ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇన్‌ఛార్జి కెకె మహేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ జెండాలను ఆవిష్కరించారు. తదుపరి గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీపై నమ్మకంతో పార్టీలో చేరిన వారికి అభినందనలు తెలుపుతూ బిఆర్ఎస్ పార్టీ వైఫల్యాలను ఎండట్టారు. రానున్నది కాంగ్రెస్ రాజ్యమేనని, ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట తప్పదని, రైతులు, నిరుద్యోగులు, ఇల్లు లేని వారు, సబ్బండ వర్గాల ప్రజలకు ఎప్పుడూ ఏది అవసరమో కాంగ్రెస్ పార్టీకి తెలుసునని, వాటన్నింటిని బడుగు, బలహీన వర్గాల ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రామగిరి లో పర్యటించిన స్పెషల్ ఆఫీసర్

రామగిరి–ప్రభాతవార్త



మండలంలోని బేగంపేట,రత్నాపూర్ గ్రామాలలో శుక్రవారం మండల స్పెషల్ ఆఫీసర్,మైన్స్ ఏ.డీ రావూరి సాయినాథ్ పర్యటించారు.గ్రామాలలో పారిశుధ్య పనులను పరిశీలించారు.వర్షాకాలంలో నీరు నిల్వకుండా చూడాలని సూచించారు.అదేవిధంగా దోమల నివారణకు చర్యలు చేపట్టాలని,కలుషిత నీరు తాగవద్దన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఇనుముల రమేష్,సర్పంచులు బి.పద్మ,పి.ప్రతిమ,కార్యదర్శులు పెండ్లి రమ్య,రాంమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# వైశ్య కార్పోరేషన్ ఏర్పాటు చేయాలి

పెగడపల్లి – ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద వైశ్యుల కోసం వైశ్య కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని ఆర వైశ్యులు ప్రభుత్వాన్ని కోరారు. నూతన పార్లమెంట్‌కు భవనానికి మహాత్మగాంధీ పేరు పెట్టాలని, వైశ్యులకు వైశ్య బంధు అందజేయాలని,నిరుపేద వైశ్యుల కోసం వైశ్య కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని తహసీల్దార్‌కు వైశ్య నాయకులు శుక్రవారం వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుల కట్కం భాస్కర్, నాయకులు బేతి శ్రీనివాస్, వెలుకంటి శ్రీధర్, కొలిపాక సురేష్, చంద్రశేఖర్, శ్రీను, రమేష్, గంప కిషన్, లింగన్న తదితరులు ఉన్నారు.

# ప్రజాస్వామ్య దేశంలో ఓటు అత్యంత ముఖ్యమైంది

**-ఆర్‌డిఓ హనుమానాయక్**

రామగిరి-ప్రభాతవార్త

ప్రజాస్వామ్య దేశంలో ఓటు అత్యంత ముఖ్యమైందని,యువత ఓటు నమోదు చేసుకునేందుకు ముందుకు రావాలని మంథని ఆర్‌డిఓ హనుమానాయక్ పిలుపు నిచ్చారు. మంథని జెఎన్‌టియు ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం ప్రిన్సిపల్ చెరుకు శ్రీధర్ రెడ్డి అధ్యక్షతన ఓటు నమోదుపై జరిగిన అవగాహన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆర్‌డిఓ హాజర య్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 20 సంవత్సరాలకు పైబడిన యువకులు ఓటు నమోదు చేసుకుంటున్నా, 18 నుండి 20లోపు వారు ముందుకు రావడం లేదన్నారు. 1వ అక్టోబర్ 2023 నాటికి 18 సంవత్సరాలు నిండే వారు సెప్టెంబర్ 19లోపు ఓటు నమోదు చేసుకోవచ్చు అన్నారు. ఫామ్ 6ను నింపి ఫోటో అతికించి ఆధార్‌కార్డు జతచేసి ఇవ్వాలని తెలియజేశారు. ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని యువకులు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఓటు నమోదు చేసుకొని యువకులకు ఫాం 6ను అందజేశారు. ఈ కార్యక్రమంలో రామగిరి తహసీల్దార్ రాంచందర్‌రావ్, ఇఇఇ విభాగ అధిపతి ఆర్ దుర్గారావ్ పెద్ద సంఖ్యలో విద్యార్థులు హాజరయ్యారు.




# సీజనల్ వాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**బేగంపేటలో పర్యటించిన డిఎంహెచ్ఓ ప్రమోద్**

రామగిరి-ప్రభాతవార్త



రామగిరి మండలం బేగంపేటలో డెంగ్యూ మరియు విషజ్వరంతో శ్రీమంతుల సుగుణ అనే మహిళ చనిపోవడం జరిగింది. అదేవిధంగా బానమ్మ(50) డెంగ్యూ పాజిటివ్ తో కరీంనగర్ లో అడ్మిట్ అయినందున జిల్లా వైద్యాధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ మరియు జిల్లా పంచాయతీ ఆఫీసర్ శుక్రవారం రోజు బేగంపేట గ్రామంలో సందర్శించారు. దీనిలో భాగంగా ఎస్సీ కాలనీ బాపురావుపల్లి అవార్డులోని ప్రతి ఇంటిని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బేగంపేట వైద్యాధికారి డాక్టర్ ప్రదీప్ కుమార్ మరియు తనయొక్క సిబ్బందిని తీసుకొని అవార్డులు డ్రైడే, ఫ్రైడే యాక్టివిటీస్ చేస్తూ మరియు ఫాగింగ్ స్ప్రే చేయించారు. అలాగే జిల్లా పంచాయతీ ఆఫీసర్, జిల్లా వైద్యాధికారి, సర్పంచ్ మరియు కార్యదర్శితో కలిసి శానిటేషన్, ఇంటి యొక్క పరిసరాల పరిశుభ్రత దోమల గురించి వాడల్లో ఉన్న ప్రజలకు ఆరోగ్య విద్య వివిధ విషయాల గురించి తెలియజేశారు. అదేవిధంగా అందరూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రతి వారంలో రెండు సార్లు మంగళవారం, శుక్రవారం డ్రైడే పాటించాలని దోమల కోసం దోమతెరలు వాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్ ఉమామహేశ్వర రావు, హెచ్ఈఓ సీతారామయ్య, హెల్త్ అసిస్టెంట్స్ ఏఎన్ఎం, ఆశా వర్కర్లు ఉన్నారు.

# కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన దివ్యాంగులు

రామగిరి-ప్రభాతవార్త



తెలంగాణ సీఎం కేసీఆర్ దివ్యాంగులకు గతంలో ఇచ్చిన పెన్షన్ 3016 నుండి ఈ నెల 4016 రూపాయలకు పెంచిన కొత్త పెన్షన్ విధానాన్ని అమలు చేస్తూ దివ్యాంగుల పట్ల మరొక్కసారి వారి ప్రేమ ఆప్యాయతను కురిపించారని, అంగవైకల్యం శరీరానికే కాని మనసుకు కాదు అని మనసున్న మారాజు కేసీఆర్ అని వికలాంగులు అన్నారు. ఈ సందర్భంగా నాగేపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ప్రతి ఇంటికి పెద్దకొడుకై వికలాంగులకు పెన్షన్ అందించడమే గాక మరోమారు 1000 రూపాయలు పెంచిన కొత్త పెన్షన్ విధానం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం వికలాంగుల సంఘం ఆధ్వర్యంలో కేసీఆర్ మరియు జెడ్పీ చైర్మన్ పుట్ట మధు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ పూదరి సత్యనారాయణ, సర్పంచ్ కొండవేణ ఓదెలు, ఉప సర్పంచ్ అనిల్, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు శంకర్, దివ్యాంగుల సంఘం నాయకులు లక్కేపురం శ్రీనివాస్, గద్దల సురేష్, కొండోజు సమ్మయ్య, దాసరి మొగిలి, సిబ్బంది మరియు మహిళలు పాల్గొన్నారు.

# బిజెపి నాయకులు మంత్రి సమక్షంలో బిఆర్ఎస్‌లోకి చేరిక

పెగడపల్లి - ప్రభాతవార్త :



మండలంలోని ఆరవెల్లి గ్రామానికి చెందిన బిజెపి పార్టీ మాజీ మండల ఉపాధ్యక్షులు కస్తూరి శోభన్‌బాబు హైదరాబాద్‌లో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ సమక్షంలో చేరారు. శోభన్‌బాబును బిఆర్ఎస్ పార్టీ లోకి మంత్రి కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఆరవెల్లి సర్పంచ్ ఉప్పులంచ లక్ష్మణ్, ఎంపిటీసీ సభ్యులు మీసాల గంగరెడ్డి, ఉప సర్పంచ్ బాబురావు, నాయకులు సత్తయ్య తదితరులు ఉన్నారు

# కన్నాల క్రషర్స్ యాజమానులపై కాలుష్య నియంత్రణ మండలికి ఫిర్యాదు

పాలకుర్తి, ప్రభాతవార్త.

మండలంలోని కన్నాల, బోడగుట్ట క్రషర్స్ యాజమానులపై బామ్లానాయక్ తండా సర్పంచ్ రాజు నాయక్ శుక్రవారం రామగుండం కాలుష్య నియంత్రణ మండలికి ఫిర్యాదు చేశారు. రాజు నాయక్ ఇచ్చిన ఫిర్యాదులో క్రషర్ల వల్ల రాజీవ్ రహదారిపై దుమ్ము లేస్తుందని, దీని నివారణకు స్ప్రే చేయడం లేదని పేర్కొన్నారు. రహదారిపై దుమ్ము కమ్ముకొని ఉండటం వల్ల వాహనదారులు ప్రమాదాల బారీన పడుతున్నారని అన్నారు. క్రషర్‌లను ఆనుకొని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయని, వీటిలో చదువుకునే విద్యార్థులు కాలుష్యం వల్ల క్రషర్ శబ్దాల వల్ల వారి చదువుకు ఆటంకం కలుగుతుందని రాజు నాయక్ ఆరోపించారు. అంతేగాకుండా క్రషర్‌ల చుట్టూ ఉన్నటువంటి పంటలపైన దుమ్ము పడి దిగుబడి తగ్గి రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని ఆరోపించారు. నిత్యం వందలాది వాహనాలు నడిచే ఈ రహదారిని ఆనుకొని క్రషర్స్ ఉండటం వల్ల సమీప గ్రామాల ప్రజలు, వాహనదారులు, అన్ని వర్గాల వారు అవస్థలు పడుతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. తక్షణం ఈ క్రషర్స్‌పై చర్యలు తీసుకొని కాలుష్యాన్ని అరికట్టాలని, ప్రజల ఆరోగ్యానికి ఇబ్బంది కలగకుండా చూడాలని రాజు నాయక్ రామగుండం కాలుష్య నియంత్రణ అధికారికి విజ్ఞప్తి చేశారు.

# పారదర్శక పని తీరుకు నిదర్శనం సింగరేణి

గోదావరిఖని, ప్రభాతవార్త.



పారదర్శక పని తీరుకు సింగరేణిని నిదర్శనమని ఆర్జీ 1 జిఎం చింతల శ్రీనివాస్ అన్నారు. సింగరేణి విజిలెన్స్ వారోత్సవాల 2023 నిర్వహణలో భాగంగా శుక్రవారం జిఎం కార్యాలయం ఆవరణలో విజిలెన్స్ వారోత్సవాల వాల్ పోస్టర్‌ను అధికారులతో కలిసి విడుదల చేశారు. ప్రతీ ఒక్కరికి అవగాహన కల్పించడంలో భాగంగా విజిలెన్స్ అవగాహన వారోత్సవాలను సింగరేణి వ్యాప్తంగా ఈ నెల 16 నుంచి నవంబర్ 15 వరకు అన్ని ఏరియాల్లో దశల వారీగా గనులు, విభాగాల ఆవరణలో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో ఎస్ఓటుజిఎం రాంమోహన్, డిజిఎం పర్సనల్ లక్ష్మీనారాయణ, ఎజిఎం ఐఈడి ఆంజనేయులు, ఎస్టేట్స్ మేనేజర్ బాలసుబ్రహ్మణ్యం, సర్వే అధికారి ప్రభాకర్, డిజిఎం ఫైనాన్స్ ఎస్. ధనలక్ష్మి, పర్చేస్ అధికారి శ్రీనివాస్, సీనియర్ లా ఆఫీసర్ ఆఫ్రిన్ సుల్తానా, సీనియర్ సెక్యూరిటీ అధికారి వీరారెడ్డి, సీనియర్ పీవో బంగారు సారంగపాణి, శ్రావణ్, సేవా అండ్ కమ్యూనికేషన్ కో ఆర్డినేటింగ్ అధికారి హనుమంత రావు తదితరులున్నారు.

# రాజన్న సిరిసిల్ల వార్త

# గొర్రెల షెడ్ల నిర్మాణానికి స్థలం కేటాయించాలి

కోనరావుపేట, ప్రభాతవార్త



కోనరావుపేట మండల కేంద్రంలో గొర్రెల షెడ్లు నిర్మాణానికి స్థలం కేటాయించాలని సర్పంచ్ పోకల రేఖ కోరారు. శుక్రవారం కోనరావుపేట తహసీల్దార్‌కు స్థానిక ఎంపీటీసీ చారీ, యాదవ కులస్తులతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యాదవ కులస్తులకు ఉపాధి అయిన గొర్రెల పెంపకం పై ఆధారపడ్డారని అన్నారు. గొర్రెలకు నివాసం కోసం వేసే షెడ్లకు స్థలం లేకపోవడంతో నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. అటవీ ప్రాంతంలో వాటిని ఉంచాలంటే అటవీ జంతులతో భయపడుతున్నారన్నారు. అందుకే ప్రభుత్వం గ్రామ శివారుల్లో అనువైనా స్థలం షెడ్ల నిర్మాణం కోసం కేటాయించాలని కోరామని అన్నారు. ఆమె వెంట బీఆర్ఎస్ నాయకులు పోకల సంతోష్, యాదవ సంఘం అధ్యక్షుడు గడిపల్లి భూషణం, ఉపాధ్యాక్షుడు ఊరడి తిరుపతి, మహేష్, రవి, భూమయ్య, బాలయ్య, రాజం, సంఘం సభ్యులు ఉన్నారు.

# అసెంబ్లీ ఎన్నికల్లో 66 స్థానాలకు పోటీ చేస్తాం

గోదావరిఖని, ప్రభాతవార్త.



త్వరలో జరుగబోయే అసెంబ్లీ ఎన్నికలలో తెలంగాణ లేబర్ పార్టీ నుంచి జిల్లాకు 2 చొప్పున 66 ఎమ్మెల్యే స్థానాలకు పోటీ చేస్తామని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు గొర్రె రమేష్ తెలిపారు. గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పోటీ చేసే వారి పేర్లను సెప్టెంబర్ 30వ తేదీన ప్రకటిస్తామని, టిఎల్‌పి నుంచి ఎమ్మెల్యేలుగా పోటీ చేయాలనుకున్న ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్ అభ్యర్థులు సెప్టెంబర్ 30వ తారీఖు లోపు టిఎల్‌పి యాప్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. కుల మతాలకు అతీతంగా అన్ని వర్గాలకు జనాభా ప్రాతిపదిక మీద సీట్లు కేటాయించడం జరుగుతుందని, 25శాతం సీట్లు మహిళలకు కేటాయిస్తామని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో తెలంగాణ లేబర్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు. ఈ విలేకరుల సమావేశంలో పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.


సింగరేణి ఆర్జీ 2 ఏరియాకు సంబంధించి జరిగిన ప్రజా అభిప్రాయ సేకరణలో వచ్చిన అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని రెమేడియేషన్ మేషనర్స్ కింద వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడంలో భాగంగా వికెపి ప్రభావిత గ్రామాలైన పెంచికల్‌పేట్, న్యూమారేడుపాక, వీర్లపల్లి, అల్లూరు గ్రామాల ప్రజలకు ఈ నెల 27న ఆదివారం ఉదయం 9గంటల నుంచి అల్లూరు గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆర్జీ 2 ఏరియా సింగరేణి యాజమాన్యం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని ఏరియా జిఎం ఎల్వి. సూర్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో సింగరేణి వైద్యులచే అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు ఇవ్వడం జరుగుతుందని డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి. రాజేంద్ర ప్రసాద్ తెలిపారు. ఆయా గ్రామాల ప్రజలు హాజరై ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# దొంగలు బాబోయ్.. దొంగలు

- వరుస దొంగతనాలతో బెంబేలేతుత్తున్న జనం
- గత చోరీల్లో దొంగలను పట్టుకోని పోలీసులు - సీసీ కెమెరాల పైనే ఆధారపడ్డ పోలీసులు
- మామిడిపల్లిలో వృద్ధురాలు పుస్తెలతాడు ఎత్తుకెళ్లిన దుండగలు
- ఫైన్‌ల కోసమే వాహనాలు తనిఖీలు - అనుమానితుల పై కనిపించని చర్యలు
- దొంగతనాలు జరుగకుండా ప్రజల్లో మరింతా అవగహన చేపట్టాలి







**కోనరావుపేట, ప్రభాతవార్త:** వరుస దొంగతనాలతో ప్రజలు బెంబేలేతుత్తున్నారు. దొంగలు బాబోయ్ దొంగలంటూ బయటకు వెళ్లెందేకు జనం జంకుతున్నారు.గతంలో జరిగిన దొంగతనాల్లో ఇప్పటి వరకు దొంగలను పోలీసులు పట్టుకోలేదు. కేవలం దొంగలను పట్టుకోవడానికి సీసీ కెమెరాల పైనే పోలీసులు ఆధారపడుతున్నారు. గ్రామాల్లో ఇన్‌ఫర్మేషన్ వ్యవస్థను పటిష్టం చేసుకోవడంలో పోలీస్‌లు పూర్తిగా విఫలమవుతున్నారు. సాంకేతిక పరిజ్ఞానం లేని సమయంలో వెంటనే దొంగలను పట్టుకున్న పోలీసులు ప్రస్తుతం మాత్రం దాని పై ఆధారపడడంతో దొంగలు పల్లెల్లో దొంగతనాలకు పాల్పడుతున్నారు. అందులో భాగంగా కోనరావుపేట మండలం మామిడిపల్లి అత్తిని ఎల్లవ్వ అనే వృద్ధురాలు మెడలోంచి బంగారు పుస్తెలతాడు బైక్ వచ్చి ఇద్దరు దుండగలు ఎత్తుకెళ్లారు. శుక్రవారం ఎల్లవ్వ వ్యవసాయ పనులకు ఒంటరిగా వెళ్లుతున్న సమయంలో గమనించిన వ్యక్తులు బైక్ పై వచ్చి పుస్తెలతాడును ఎత్తుకెళ్లారు. ఎల్లవ్వ కేకలు వేసిన ఫలితం లేకుండా పోయింది. ఘటన స్థలానికి ఎస్సై అంజనేయులు చేరుకోని వివరాలను సేకరించి, ఎల్లవ్వ ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. సమీపంలో ఉన్న సీసీ కెమెరాల పుటేజీలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. అనుమానంగా కనిపించిన ఇద్దరు వ్యక్తులు నెంబర్‌లేని బైక్ వెళ్లుతున్న ఫోటోలను విడుదల చేసి, సామాజిక మాద్యమాల్లో ప్రచారం చేశారు. గతంలో కూడా శివంగళపల్లి గ్రామంలో సైతం వ్యవసాయ పనులకు వెళ్లుతున్న మహిళ మెడలోంచి పుస్తెలతాడు ఎత్తుకెళ్లారు. అనుమానం పై ఉన్నవ్యక్తి ఫిర్యాదు చేసినప్పటికి ఇప్పటి వరకు అతని పై చర్యలు తీసుకోలేదని, బాధితురాలు ఆవేదన వ్యక్తం చేసింది. పక్షం రోజుల క్రితం మరిమడ్ల ఐదు ఇండ్లలో వరుసగా దొంగతనాలు జరిగాయి. బంగారు అభరణాలతో పాటు నగదును దొంగలు ఎత్తెకెళ్లారు. ఇప్పటి వరకు దొంగలను పట్టుకోవడంలో పోలీస్‌లు మీన మేషాలు లెక్కిస్తున్నారు. అహ్మద్ హుస్సేన్‌పల్లి సైతం ఇంట్లో దొంగతన జరిగింది. వాటిని మరిచే లోపే మామిడిపల్లిలో వృద్ధురాలు మెడలోంచి బంగారు పుస్తెలతాడు ఎత్తుకెళ్లడంతో పోలీసులకు సవాలుగా మారింది. వాహనాల తనిఖీలో కేవలం ఫైన్‌ల పై దృష్టి సారించే, అనుమాతిలు సంచరించే వ్యక్తుల పై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతోనే ఇలాంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మామిడిపల్లి పరిసరాల్లో సైతం నెంబర్ లేని ప్లేట్ లేని బైక్ పై వెళ్లుతున్న ఇద్దరు వ్యక్తలు కనిపిస్తున్నారు. కొంతకాలంలో మండలంలో వరుస దొంగతనాలతో జనం మాత్రం నిద్రలేని రాత్రులు గడుపుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, వరుస దొంగతనాలు జరుగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలిన మండల ప్రజలు కోరుతున్నారు.

# రాజన్న ఆలయంలో వైభవంగా వరలక్ష్మి శుక్రవారం పూజలు



**వేములవాడ ప్రభాతవార్త:** వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి ఆలయంలో శ్రావణమాసం వరలక్ష్మి శుక్రవారం సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు.వరలక్ష్మి శుక్రవారం కావడంతో వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయంలో శ్రీ రాజరాజేశ్వరి దేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. మహాలక్ష్మి ఆలయంలో స్థానాచార్యులు అప్పాల భీమశంకర శర్మ ఆద్వర్యంలో అర్చకులు వరలక్ష్మి శుక్రవారం పూజలు నిర్వహించారు. స్థానిక మహిళలు మహాలక్ష్మి ఆలయంలోని అమ్మవారిని దర్శించుకుని ఒడిబియ్యం, కుంకమ పూజలు చేసుకున్నారు.

# అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ఆలోచించి ఓటు వేయాలి

- అస్సాం ఎమ్మెల్యే సుశాంత్



**మంథని - ప్రభాతవార్త:** రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో మంథని నియోజకవర్గం ప్రజలు ఆలోచించి ఓట్లు వేయాలని 40ఏండ్లు పాలించి అబివృద్ధి మరిచిన వారిని అదేవిధంగా ఒక్కసారి గెలిచి వందల కోట్ల ఆస్థిని సంపాదించుకున్న వారిని గమనించాలని బిజెపి మంథని తాత్కాలిక ఇంఛార్జ్ అస్సాం ఎమ్మెల్యే సుశాంత్ అన్నారు. శుక్రవారం మంథని పట్టణంలోని రాంరెడ్డి కాంప్లెక్సులో మండల సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅథితిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చందుపట్ల సునీల్‌రెడ్డి తో కలసి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశాన్ని ప్రధాని మోదీ అద్బుతంగా అభివృద్ధి చేస్తున్నాడని పసల్‌భీమా, అయుష్‌మాన్‌భారత్, అవాస్ యోజన లాంటి పథకాలు తెలంగాణలో వస్తే ప్రజలు బిజెపికే ఓట వేస్తారని దుర్బుద్ధిలో తెలంగాణ ముఖ్యమంత్రి ఆ పథకాలను రాష్ట్రంలో అమలు చేయటం లేదన్నారు. మంథనిలో 40ఏండ్లు పాలించిన కాంగ్రెస్ పార్టీ ఇక్కడ ఏం చేయలేదన్నారు. ప్రాజెక్టుల పేరుతో ప్రజాదనాన్ని లూటి చేసి వేలకోట్లకు పడగెత్తి 9 సంవత్సరాల నుండి పాలిస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వంలో మంథనిలో పుట్ట మధు ఒక్కడే అభివృద్ధి చెందాడని ఆయన అన్నారు. మంథని నియోజకవర్గంలో దళితులపైన దాడులు పెరిగాయని ఇక్కడ రాయలసీమ మాదిరిగా ఫ్యాక్షన్ రాజకీయాలు సాగుతున్నాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం జీవితాన్ని త్యాగం చేసిన చందుపట్ల సునీల్‌రెడ్డిని కెసిఆర్ అన్నివిదాలుగా మోసం చేశాడన్నారు. తెలంగాణ కోసం ఏలాంటి త్యాగాలు చేయని పుట్ట మదు నేడు పదవులు అనుభవిస్తున్నాడని ఆయన అరోపించాడు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్, బిఆర్ఎస్‌ను ఓడించాలని ప్రజల కోసం పరితపించే చందుపట్ల సునీల్‌రెడ్డిని గెలిపించాలని ఆయన అన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ ప్రభుత్వాలు రెండు మంథని నియోజకవర్గం ప్రజలను మోసం చేసిందని వచ్చే ఎన్నికల్లో బిజెపికి అవకాశం ఇవ్వాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చందుపట్ల రాంరెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ మల్క మోహన్‌రావు, కోకన్వీనర్ నాంపల్లి రమేష్, జిల్లా అధికార ప్రతినిధి పోతరవేణి క్రాంతికుమార్, బిఎస్‌పి నియోజకివర్గం ఇంఛార్జీ చిలువేరి సతీష్‌కుమార్, నాయకులు కోరబోయిన మల్లికార్జున్‌పటేల్, తోట మదూకర్, ఎడ్ల సదాశివ్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సమాఖ్యల బలోపేతం చేయడానికి కృషి చేయాలి

- జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి నరేష్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** గ్రామీణా పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో నడుపబడుతున్న మహిళా స్వశక్తి సంఘాల అభివృద్ధి కోసం,వివిధ రకాల ఆర్థిక,సామాజిక సేవలను గ్రామ మహిళా సమాఖ్యలు,మండల మహిళా సమాఖ్యలు కృషి చేయాలని జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి నరేష్ అన్నారు.శుక్రవారం జగిత్యాల మండల సెర్ప్ కార్యాలయంలో సెర్ప్ సిబ్బంది,మండల సమాఖ్యల పాలకవర్గ సభ్యులతో సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో జరిగే ప్రతి అభివృద్ధి కార్యక్రమాల్లో మహిళా సంఘాలు పాల్గొనాలని,ఓటర్ అవగాహన,కోటి మొక్కలు నాటే కార్యక్రమం,స్వచ్ఛ సర్వేక్షన్ లాంటి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని అలాగే బ్యాంక్ లింకేజి ద్వారా తీసుకున్న ఋణాలతో ఆదాయాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు.ఈ సందర్భంగా మొదటి సారి మండల సెర్ప్ కార్యాలయానికి వచ్చిన సందర్భంగా సెర్ప్ సిబ్బంది మండల సమాఖ్య సభ్యులు,విఓఏలు డిఆర్‌డిఓను శాలువాతో సన్మానించడం జరిగింది.వారితో అదనపు ప్రాజెక్టు



డైరెక్టర్ ఎస్.సుధీర్,డిపియంలు వెంకటేష్,మాణిక్ రెడ్డి,మండల ఎపియం వోదెల గంగాధర్,సిసిలు పి.గంగారాం,బి.రవీంధర్,పి.సాగర్,సిహెచ్ సంతోష్, బి.రాజేంధర్, రూరల్, అర్బన్ మండలాల అధ్యక్షురాళ్లు యం.సత్తవ్వ, డి.గంగభవాని ,సిబ్బంది పద్మ,సురేంధర్,విఓఏలు జల, శేఖర్, స్వప్న, అశోక్, ఇంకా పలువురు విఓ అధ్యక్షురాళ్లు,విఓఏలు పాల్గొన్నారు.

# రెగ్యులర్ చేయాలని జగిత్యాలలో ఎఎన్‌ఎంల వినూత్న నిరసన

- దీక్షా శిబిరంలోనే ఎఎన్‌ఎంల వరలక్ష్మి పూజలు
- కేసీఆర్ మనసు మారాలని సర్వమత ప్రార్థనలు

**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :** గత 16 ఏళ్లుగా చాలీచాలని జీవితాలతో కాలం వెళ్లదీస్తూ ప్రజలకు వైద్యసేవలు అందిస్తున్న మహిళా ఎఎన్‌ఎంలను పర్మినెంట్ చేయడానికి ముఖ్యమంత్రి కెసిఆర్ మనసు మారేలా చూడాలని జగిత్యాలలో ఎఎన్‌ఎంలు సర్వమత ప్రార్థనలు చేశారు.శుక్రవారం సర్వీసును క్రమబద్ధీకరించాలనే డిమాండ్‌తో 10 రోజు శుక్రవారం జగిత్యాల ఆర్డీవో కార్యాలయం ముందు నిర్వహిస్తున్న దీక్షా శిబిరంలో అన్ని మతాలు సమానమనే భావనతో పవిత్ర గ్రంథాలైన భగవద్గీత,ఖురాన్,బైబిల్‌లను పటిస్తూ ప్రత్యేక ప్రార్థనలు చేసి వెంటనే ప్రభుత్వం మాకు అనుకూలమైన నిర్ణయం తీసుకోవాలని ఎఎన్‌ఎంలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.శ్రావణమాసంలో లక్ష్మిదేవికి పవిత్రమైన వరలక్ష్మి వ్రతాలను జరిపి దీక్ష చేస్తున్న చోటనే ఒకరికి ఒకరు పసుపు ,కుంకుమ, గాజులు, పండ్లు, వాయినాలు ఇచ్చుకొని లక్ష్మిదేవిని పూజించారు.అమ్మ మా నిరసనకు పులిస్టాప్ పెట్టి ఉద్యోగాలను పర్మినెంట్ చేస్తే తిరిగి విధుల్లో చేరి ప్రజలకు వైద్య సేవలు చేస్తామని అందుకు మమ్మల్ని దీవించాలని వేడుకున్నారు.ప్రతి సంవత్సరం వరలక్ష్మి వ్రతాన్ని ఇంట్లో అత్యంత భక్తి శ్రద్దలతో జరుపుకునే పండుగను ప్రభుత్వం చిన్నచూపు వల్ల లక్ష్మిదేవిని బయట పూజించి మొక్కుకునే పరిస్థితి రావడం బాధాకరమని అమ్మ మమ్మల్ని చల్లంగా చూసి కోర్కె నెరవేరే విధంగా కెసిఆర్ మనసు మార్చి మా ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలని ఎఎన్‌ఎంలు వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో నీరజ,మేరి పద్మ,రాజమణి, ఎలిజబేత్‌రాణి, శిరీష, ప్రశాంతి, శైలజ, శిరీష, శారద, జమున, స్వరూప, చిలుకమ్మ, సుజాత, విజయలక్ష్మి, సరోజ, సుగుణ, ఊర్మిల, సమత, రాధ, ప్రశాంతి, సునీత, రమాదేవి, శైలజ, లక్ష్మికాంత, రజిత, సౌజన్య, పుష్ప, స్వరూప, సుమలత, జ్యోతి, అహల్య, శాలిమున్నిసా, తదితరులు పాల్గొన్నారు.





# ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌ను కలిసిన రాష్ట్ర ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మెన్ వినోద్‌కుమార్

**వేములవాడ ప్రభాతవార్త:** జర్మనీ వెళ్లి తిరిగి వచ్చిన వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబును శుక్రవారం హైద్రాబాదులోని ఆయన నివాసంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మెన్ వినోద్‌కుమార్ కలిశారు. రాజకీయ పరిణామాలు, అభివృద్ధి సంక్షేమ పథకాలపై ఇరువురు సుదీర్ఘంగా చర్చించారు. మండలాల వారిగా వేముల వాడలోని ఆయన నివాసంలో నేడు రెపు సమావేశం కానున్నారు.



# నగర ప్రజల కోసం త్వరలో అందుబాటులోకి నైట్ ఫుడ్ బజార్లు

**- నైట్ ఫుడ్ బజార్ పనులను పరిశీలించిన మేయర్ సునీల్‌రావు**

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** నగర ప్రజలకు అధునాతనమైన నైట్ ఫుడ్ కోర్టును అందుబాటులోకి తెస్తున్నామని నగర మేయర్ యాదగిరి సునీల్‌రావు అన్నారు. కరీంనగర్ అభివృద్ధిలో భాగంగా శుక్రవారం విద్యానగర్‌లో పర్యటించారు. మల్కాపూర్ రోడ్డులో శాతవాహన యూనివర్సిటీ వద్ద నగరపాలక సంస్థ ద్వారా ఏర్పాటు చేస్తున్న నైట్ ఫుడ్ కోర్టు పనులను తనిఖీ చేసి పరిశీలించారు. ఇప్పటికే ఏర్పాటు చేసిన 4 వెజ్ ఫుడ్ స్టాల్స్, 4 నాన్ వెజ్ ఫుడ్ స్టాల్స్, 4 గజిబోలు, లైటింగ్, అధునాతన మరుగు దొడ్లను స్వయంగా పరిశీలించి, సీటింగ్ ఆరేంజ్మెంట్స్, చిల్డ్రన్స్ ప్లే ఇక్యూ మెంట్స్, సీసీ కెమెరాల ఏర్పాటుపై అధికారులు, ఏజెన్సీ కాంట్రాక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. నైట్ ఫుడ్ బజర్ పనులను వేగవంతగ్గఆ పూర్తి చేసి సెప్టెంబర్ మాసంలో ప్రారంభానికి సిద్ధం చేయాలన్నారు. ఈ సందర్భంగా మేయర్ యాదగిరి సునీల్‌రావు మాట్లాడుతూ.. ఎక్కడ లేని విధంగా అనిన రకాల సౌకర్యాలతో నగరపాలక సంస్థ ద్వారా నైట్ ఫుడ్ బజార్‌ను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. విద్యానగర్ ప్రాంతంలోని శాతవాహన యూనివర్సిటీ వద్ద నైట్ ఫుడ్ బజార్ పనులు చివరి దశకు చేరాయన్నారు.



ప్రజల డిమాండ్ ఎక్కడ ఉంటే అక్కడ నగరపాలక సంస్థ సౌకర్యాలు కల్పిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో కార్పొరేటర్ ఎదుల్ల రాజశేఖర్, ఎస్ఈ నాగమల్లేశ్వర్‌రావు, ఈఈలు కృష్టయ్య, మహేంధర్, ఆర్వీ ఏజెన్సీ ప్రతినిధులు హరికృష్ణ, మురళీధర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రావణ శోభతో కళకళలాడిన అల్ఫోర్స్



**కరీంనగర్ ఎడ్యుకేషన్,ప్రభాతవార్త:** అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి స్థానిక మంకమ్మతోటలోని ఆల్ఫోర్స్ ప్లానెట్‌కిడ్స్‌లో, ఇతర పాఠశాలల ప్రాంగణాలలో వేడుకగా పండుగ వాతావరణం ఉట్టిపడేలా వేధ బ్రహ్మణుల వేదమంత్రోచ్చరణల మధ్య ఏర్పాటు చేసినటువంటి అల్ఫోర్స్ శ్రావణ శోభ మహోత్సవానికి ముఖ్యఅతిధిగా హాజరై వారు మాట్లాడారు. ప్రారంభానికి ముందు వారు సాంప్రదాయాబద్ధంగా పరమపవిత్రమైన జ్యోతిఇని వెలిగించి ఆష్టలక్ష్మి మాత ఆశ్శీస్సులు అందరికీ ఉండే విధంగా పూజా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అమ్మవారి అనుగ్రహం వలన ఎన్నో సత్ఫలితాలు కలుగుతాయని, ఆయురారోగ్యాలు సిద్ధిస్థాయని, తద్వారా రోజువారి కార్యకలాపాలను సంతోషంగా నిర్వర్తించవచ్చు అని అన్నారు. వేడుకలలో భాగంగా సుమారు 50 మంది విద్యార్థులు వివిధ లక్ష్మి రూపాలలో విచ్చేసి పండుగ శోభను పెంపొందించారు. విద్యార్థులు ప్రదర్శించినటువంఇ నృత్యాలు చాలా ఆకర్షించాయి. శ్రావణ శోభను రెట్టింపు చేశారు, మాతృమూర్తులకు వాయనాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# బిపి మండల్ బిసిల సామాజిక సమానత్వం కోసం నిరంతరం కృషి

**- మండల్ రాష్ట్రీయ సమితి వ్యవస్థాపకులు గుంజపడుగు హరిప్రసాద్**

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** బిందేశ్వరి ప్రసాద్ మండల్ 105వ జయంతి పురస్కరించుకుని శుక్రవారం కరీంనగర్‌లోని తెలంగాణ చౌక్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండల్ చిత్రపటానికి పూలమాలలు వేసి వారు బిసిలకు చేసిన కార్యక్రమాలను స్మరించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మండల్ రాష్ట్రీయ సమితి వ్యవస్థాపక సభ్యులు మేకల చంద్రశేఖర్ యాదవ్‌తో కలిసి ఎంఆర్ఎస్ వ్యవస్థాపకులు గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ.. బీపీ మండల్ కమిషన్ చైర్మన్‌గా వారు చేసిన 40 సిఫారసు ద్వారా దేశవ్యాప్తంగా ఉన్న వెనుకబడిన వర్గాలకు ఆరాధ్యుడిగా మారాడాని, బిపి మండల్‌ను బడుగు, బలహీన వెనుకబడిన వర్గాల ప్రతినిధిగా వారిని మిస్సయ్ ఆఫ్ సోషల్ జస్టిస్‌గా బిరుదు పొందారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కలర్ సత్తన్న, ఉప్పు రవీందర్, జక్కం సంపత్, సింగిరాల వెంకటస్వామి, వాసం మల్లేషం యాదవ్, కర్రె శ్రీనివాస్, పెండ్యాల మహేష్, తూల



ౘభాస్కర్‌రావు, గుర్రం అశోక్ గౌడ్, శ్రీరాముల భాల సురేందర్, గుడిసెల రమేష్ గౌడ్, మిర్యాలకర్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ ముట్టడి కోసం కదం తొక్కిన బీజేపీ

**- బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి హౌస్ అరెస్టు చేసిన పోలీసులు**

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ బీజేపీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు బీజేపీ జిల్లా శాఖ ఆధ్వరనంయలో శుక్రవారం కరీంనగర్ కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం చేపట్టింది. కలెక్టరేట్ ముట్టడి కోసం కదం తోక్కిన బీజేపీ శ్రేణులను జిల్లా వ్యాప్తంగా ఎక్కడికక్కడ అరెస్టు చేశారు. జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డిని హుజురాబాద్‌లో హైస్ అరెస్ట్ చేశారు. కలెక్టరేట్ మీదుగా వెళ్లే రహదారులన్నీ మూసివేసి భారీ గేట్లు ఏర్పాటు చేసి, కలెక్టరేట్ చుట్టుపక్కల భారీ సంఖ్యలో పోలీసులు మోహరించారు. బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షులు, కరీంనగర్ అసెంబ్లీ కో కన్వీనర్ బాస సత్యనారాయణరావు, గుగ్గిల్లపు రమేష్, ఇనుగొండ నాగేశ్వర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు దురిశెట్టి సంపత్‌ల ఆధ్వర్యంలో కార్యకర్తలు కరీంనగర్ కలెక్టరేట్ వైపు వెళ్లడానికి పరిగెత్తగా పోలీసులు వారిని అడ్డుకున్నారు. ఈ సందర్భంగా బీజేపీ శ్రేణులు కలెక్టరేట్ వద్ద ఆందోళన చేయడంతో వారందరినీ బలవంతంగా అరెస్టు చేసి కరీంనగర్ పోలీస్ శిక్షణ కేంద్రానికి తరలించారు. అరెస్టుఅనంతరం బీజేపీ నేతలు బాస సత్యనారాయణ రావు, గుగ్గిల రమేష్, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్‌లు మాట్లాడుతూ.. రాష్ట్రంలోని కేసీఆర్ బిఆర్ఎస్ ౘభుత్వం ఎన్నికల హామీలను, ప్రకటించిన సంక్షేమ పథకాలను అమలు చేయడంలో అట్టర్ ఫ్లాప్ అయిందని, రెండు పర్యాయాలు ఎన్నికల



సందర్భంగా ప్రకటించిన పథకాలను నేటికి సక్రమంగా అమలు చేయలేని దౌర్భాగ్య స్థితిలో కేసీఆర్ సర్కార్ ఉన్నందుకు సిగ్గుపడాలన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను, ప్రకటించిన సంక్షేమ పథకాలను తక్షణం అర్హులైన ప్రతి ఒక్కరికి అందించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్‌రెడ్డి, రాజేంద్రప్రసాద్, బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు దురిశెట్టి సంపత్, కార్పొరేటర్లు పెద్దలప్లి జితేందర్, కచ్చు రవి, నాయకులు బొంతల కళ్యాన్ చంద్ర, కటకం లోకేష్, ఎడమ సత్యనారాయణరెడ్డి, ఎండి.పర్వేజ్, రచ్చ శ్రీనివాస్, లడ్డు ముందాడ, కోల అశోక్, రేండ్ల శ్రీనివాస్, హరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ వార్త

# కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ టికెట్ కోసం కొత్త జయపాల్‌రెడ్డి దరఖాస్తు

**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యే టికెట్ కోసం మైత్రి గ్రూప్ చైర్మన్ కొత్త జయపాల్ రెడ్డి దరఖాస్తు చేసుకున్నారు. గురువారం టిపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి సమక్షంలో ఆ పార్టీలో చేరిన కొత్త జయపాల్‌రెడ్డి శుక్రవారం హైదరాబాద్ గాంధీభవన్‌లో కాంగ్రెస్ టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. పార్టీ టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్న అనంతరం ఆయన మాట్లాడుతూ.. కరీంనగర్ నియోజకవర్గంలో అన్ని వర్గాల మద్దతు తనకుందని, ఈ ఎన్నికల్లో అవకాశం ఇస్తే గెలిచే సత్తా తనకు ఉందని స్పష్టం చేశారు.



# ఈ నెల 27న జరిగే మున్నూరుకాపు ప్లీనరీకి భారీగా తరలిరండి

**చిగురుమామిడి, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపుల హక్కుల సాధనలో భాగంగా ఈ నెల 27వ తేదీ ఆదివారం రోజున హైదరాబాద్‌లోని జల విహార్‌లో మద్యాహ్నం 12గంటలకు నిర్వహించే ప్లీనరీ సన్నాహక సమావేశానికి చిగురుమామిడి మండల కుల బాంధవులు అధిక సంఖ్యలో పాల్గొని ప్లీనరీ సమావేశాన్ని విజయవంతం చేయాలని మున్నూరు కాపు మండల అధ్యక్షుడు కంది శంకర్, ప్రధాన కార్యదర్శి కానవేని శివకుమార్‌లు శుక్రవారం రోజున ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీలకు, రాజకీయాలకు అతీతంగా జరిగే ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని, ఈ కార్యక్రమానికి వివిధ మహోదాల్లో ఉన్న మున్నూరు కాపు మాజీ, తాజా ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, జర్నలిస్టులు, నాయకులు తదితరులు పాల్గొంటారని అన్నారు.

# సీజనల్ వ్యాధులు వ్యాప్తిని ప్రాథమిక దశలోనే అరికట్టాలి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి**



**కరీంనగర్, ప్రభాతవార్త:** మారుతున్న వాతవరణ పరిస్థితుల దృష్ట్యా జిల్లాలో సీజనల్ వ్యాధులు ప్రబల కుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలక్టరేట్ సమావేశ మందిరంలో వైద్య, మున్సిపల్, పంచాయతీ, మహిళా సంక్షేమ శాఖల అధికారులతో గర్భిణీల నమోదు, ప్రభుత్వ ఆసుపత్రులో ప్రసవాలు, న్యూట్రిషన్ కిట్లు, వ్యాధి నిరోధక టికాలు, టిబి, సీజనల్ వ్యాధుల నియంత్రణల ప్రగతిపై జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. మారుతున్న వాతావరణ పరిస్థితుల దృష్ట్యా జిల్లాలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. సీజనల్ వ్యాధుల వ్యాప్తిచెందే అవకాశం లేకుండా పంచాయతీ రాజ్, మున్సిపల్ శాఖల అధికారులు సమన్వయంతో నివారణ చర్యలు చేపట్టాలని, ప్రతి శుక్రవారం ఫ్రై డే డ్రై డే కార్యక్రమాన్ని కొనసాగించాలని, నీటి నిలువలు లేకుండా చూడాలని, దోమల వృద్ధి చెందకుండా నిరోధించడం ద్వారా డెంగ్యూ వ్యాధిని అరికట్టవచ్చని తెలిపారు. గర్భిణీల నమోదు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రగతి బాగా ఉందని, ఈ దిశగా పనిచేస్తున్న వైద్య సిబ్బందిని కలెక్టర్ అభినందిస్తూ ప్రగతి ఇలానే కొనసాగించాలని కోరారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, మున్సిపల్ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా వైద్యాధికారి లలిత దేవి, ప్రభుత్వ ఆసుపత్రి సూపరిటెండెంట్ కృష్ణప్రసాద్, స్త్రీ శిశు సంక్షేమ అధికారి సరస్వతి, ప్రోగ్రాం అధికారులు, వైద్యాధికారులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలి

**-మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు**

**జమ్మికుంట, ప్రభాత వార్త:** జమ్మికుంట మున్సిపాలిటీ అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు అన్నారు. జమ్మికుంట మున్సిపాలిటీ కార్యాలయంలో శుక్రవారం పలు అభివృద్ధి పనుల నిర్వహణ, బిల్లుల చెల్లింపులపై మున్సిపల్ కౌన్సిల్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. వమున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు అధ్యక్షతన జమ్మికుంట మున్సిపల్ కౌన్సిల్ సర్వసభ్య సమావేశం సాదాసీదాగా నిర్వహించారు. ఈ సమావేశంలో పలు వార్డులలో అభివృద్ధి పనులు ఇతర బిల్లుల చెల్లింపుల పై (25) అంశాలను ప్రవేశపెట్టగా కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. ఈ సమావేశంలో కమిషనర్ బి. శ్రీనివాస్, వైస్ చైర్మన్ దేశిని స్వప్న కోటి,



కౌన్సిలర్లు, మేనేజర్ భూపాల్ రెడ్డి, ఏఈ వరుణ్, టిపిఒ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## హీరో సంస్థ కొత్త మోటార్ గ్లామర్ వాహనాన్ని లాంచ్ చేసిన మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్‌రావు, సిఐ రమేష్

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** ద్విచక్ర వాహనాలలో ప్రఖ్యాత కంపెనీగా పేరు పొందిన హీరో మోటార్ సైకిల్‌ల సంస్థ కొంత కాలం క్రితం హీరో గ్లామర్ బండి ఉత్పత్తిని నిలిపివేయడంతో, వినియోగదారుల నుండి వచ్చిన ఒత్తిడి మేరకు కొత్త హంగులతో 125సిసి హీరో గ్లామర్ బండిని మార్కెట్‌లో ప్రవేశపెట్టగా, శుక్రవారం పట్టణంలోని పవన్ మోటార్స్ షోరూంలో జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్‌రావు, పట్టణ సిఐ బి రమేష్‌ల చేతుల మీదుగా లాంచింగ్ చేసారు.



హీరో ద్విచక్ర వాహనాలలో అత్యధికంగా అమ్ముడుపోయిన గ్లామర్ సైకిల్ మోటర్ నిలిపివేయడం వల్ల సంస్థ వినియోగదారుల నుండి, డిలర్ ఆగ్రహం వ్యక్తం కావడంతో, ఎట్టకేలకు కొంత కాలం తర్వాత గ్లామర్ బండికి మరిన్ని సొగసులు సమకూర్చి అదనపు హంగులతో మార్కెట్‌లోకి ప్రవేశపెట్టడం శుభపరిణామమని చైర్మన్ రాజేశ్వర్‌రావు, సిఐ బి రమేష్‌లు అన్నారు. సౌకర్యవంతమైన గ్లామర్ వాహనం నడిపేవారికి అనుకూలంగా ఉందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో షోరూం యజమాని ఎ రాజేంద్ర ప్రసాద్, ప్రముఖ వ్యాపారి బచ్చు బాస్కర్, రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు జి రాజమౌళి, నర్సిని శ్రీనివాస్, చంద రాజు, ఒడెలుతో పాటు పలువురు పాల్గొన్నారు.

## పెద్దంపల్లిలో అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన ఎంపిపి

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:**



జమ్మికుంట మండలంలోని పెద్దంపల్లి గ్రామంలో శుక్రవారం మండల పరిషత్ 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి సుమారు ఆరు లక్షల రూపాయలతో డ్రైనేజీ రిటనింగ్ గోడ నిర్మాణ పనులకు భూమి పూజ చేసి పనులు ప్రారంభించినట్లు జమ్మికుంట ఎంపిపి దొడ్డే మమత ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎంపిపి దొడ్డే మమత ప్రసాద్ మాట్లాడుతూ..... కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణలోని గ్రామాలన్ని అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నాయని ప్రతి గ్రామంలో సిసి రోడ్లు, డ్రైనేజీలు, వైకుంఠదామాలు, క్రీడా ప్రాంగణాలు, హరితహారం, జిగేల్ మనిపించే విధి దీపాలతో గ్రామాలన్ని పట్టణాలను మరిపిస్తున్నాయని అన్నారు. వచ్చే శాసన సభ ఎలక్షన్‌లో కేసీఆర్ నాయకత్వాన్ని బలపరుస్తూ ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించుకుని హుజురాబాద్ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందే విధంగా కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో ముందుకు వెళ్ళాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఇల్లందుల అన్నపూర్ణ రామరాజు, ఫ్యాక్స్ వైస్ చైర్మన్ మామిడి తిరుపతి రెడ్డి, ఉప సర్పంచ్ గూడురు శ్రీనివాస్ రెడ్డి, ఫ్యాక్స్ డైరెక్టర్ కుమార్, సీనియర్ నాయకులు మోటపోతుల వెంకటరాజం, పొద్దుటూరు నారాయణ రెడ్డి, ఎల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సూరమ్మ జాతర వనభోజనంలో గ్రామస్థులు

**రుద్రంగి, ప్రభాత వార్త:**



రుద్రంగి మండల కేంద్రంలో ఘనంగా సూరమ్మ జాతర అన్ని కుల సంఘాల ప్రజలు శుక్రవారం సూరమ్మ దేవతకు భక్తి శ్రద్ధలతో నైవేద్యం సమర్పించారు. రుద్రంగి గ్రామ శివారులోని అటవీ ప్రాంతంలోని బుగ్గ వద్ద గల సూరమ్మ ఆలయానికి కుల సంఘాల ప్రజలు వెళ్ళి నేవైద్యం సమర్పించి మొక్కులు చెల్లించు కున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.... వర్షాలు సంమృద్ధిగా కురిసి గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుతూ కుల సంఘాల పెద్దలు భక్తిశ్రద్ధలతో శ్రావణమాసంలో సూరమ్మకు నైవేద్యం సమర్పించడం ఆనవాయితీగా జరుగుతుందని తెలిపారు. సూరమ్మకు సమర్పించిన నైవేద్యంకు గ్రామ శివారులోని అటవీ ప్రాంతంలో బుగ్గ వద్ద గ్రామ ప్రజలకు వన భోజనాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గట్ల మీనయ్య, సెస్ డైరెక్టర్ ఆకుల గంగారం, లక్ష్మినరసింహ స్వామి, ఆలయ చైర్మన్ కొమురె శంకర్, ఎంపిడివో శంకర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంటె రెడ్డి, నాయకులు తర్రె మనోహర్, గడ్డం స్వామి, చెలుకల తిరుపతి, యువకులు, మహిళలతో పాటు అన్ని కుల సంఘాల ప్రజలు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో తమ పేరును నమోదు చేసుకోవాలి

**రుద్రంగి, ప్రభాత వార్త:** రుద్రంగి మండల కేంద్రంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువతి, యువకులు ఓటరు జాబితాలో తమ పేరును నమోదు చేసుకుని ఓటు హక్కు సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ శ్రీలత శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా తహశీల్దార్ శ్రీలత మాట్లాడుతూ.... రానున్న ఎన్నికల దృష్ట్యా ఈనెల 26, 27 వ తేదీల్లో ప్రత్యేక ఓటర్ నమోదు సవరణ నిర్వహించడం జరుగుతుందన్నారు. బూత్ లెవల్ అధికారులు పోలింగ్ కేంద్రాల్లో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో ఉంటారని తెలిపారు. ప్రతి యువతి, యువకులు ఓటరు జాబితాలో తమ పేరును నమోదు చేసుకుని ఓటు హక్కు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## బిఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్‌గా రాజేందర్

**మల్లాపూర్ - ప్రభాతవార్త :**



ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు ఆదేశాల మేరకు మల్లాపూర్ మండల పాత దారాజ్‌పల్లి బిఆర్ ఎస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్‌గా డా.సుతారి రాజేందర్ నియమకమయ్యారు. ఇట్టి నియమక ఉత్త ర్వులను బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డా.కల్వకుంట్ల సం జయ్ శుక్రవారం నూతనంగా నియమకమైన రాజేందర్‌కు అందజేశారు. ఈ మేరకు రాజేందర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో సోషల్ మీడియా కన్వీనర్‌గా పదవి బాధ్యతలు అప్పగించిన ఎమ్మెల్యేకు, ఎమ్మెల్యే అభ్యర్థి సంజయ్‌కు, బిఆర్ఎస్ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# హుజూరాబాద్ వార్త

## తెలంగాణ యువ చైతన్య ఫౌండేషన్ అధ్యక్షులుగా కీసర గణేష్

**మల్యాల, ప్రభాత వార్త:**



తెలంగాణ యువ చైతన్య ఫౌండేషన్ మల్యాల మండలం అధ్యక్షులుగా కీసర గణేష్ ముదిరాజ్ (ఆర్సీ) నియమితులయ్యారు. శుక్రవారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అబ్బగోని ప్రశాంత్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు నర్సయ్య ల ఆదేశాల మేరకు కీసర గణేష్ తో పాటు మండల కమిటీ నియామకం చేశారు. కాగా ఫౌండేషన్ ఉపాధ్యక్షులుగా గంగిపల్లి దినేష్ మ్యాదరి లవ కుమార్, ప్రధాన కార్యదర్శిగా గుర్రం శ్రీధర్ గౌడ్ కార్యదర్శిగా చిట్యం మహేష్, దూడ తిరుపతి, కోరేవు వెంకటేష్, సలహాదారులుగా కరబూజ నర్సయ్య గౌడ్, విశ్వనాథ దయానంద్, కొత్తపల్లి ప్రణీత్ కుమార్ శర్మ, జవాజి రాజ్ కుమార్, మహమ్మద్ యూసుఫ్, వీఆర్‌వోగా పొనుగంటి అజయ్, గౌరవ అధ్యక్షులుగా నీలం రాముని నియమించినట్లు తెలిపారు.

## హుజూరాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి కోసం దరఖాస్తులు

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**



కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలో 2021 ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి, ఓటమిపాలైన రాష్ట్ర ఎన్ఎస్‌యూఐ అధ్యక్షులు, కాంగ్రెస్ యువనేత బల్మూరి వెంకట్, మాజీ పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ దాసరి భూమయ్య గతంలో జమ్మికుంట, హుజురాబాద్ పోలీస్ స్టేషన్‌లలో విధులు నిర్వర్తించాడు. జిల్లా కాంగ్రెస నాయకులు ప్యాట రమేష్, కమలాపూర్ నుండి కాంగ్రెస్ సీనియర్ లీడర్ తౌటం రమేష్‌లు శుక్రవారం హైద్రాబాద్ గాంధీ భవన్ కాంగ్రెస్ పార్టీ కార్యలయంలో రేపు జరుగనున్న సాధారణ ఎన్నికల్లో తిరిగి తనకే కాం గ్రెస్ పార్టీ అభ్యర్థిగా అవకాశం ఇవ్వాలంటూ కే ంద్ర కాంగ్రెస్ పార్టీ ఎన్నికల పరిశీలకులకు దరఖాస్తు చేసుకున్నారు. హుజురాబాద్ పార్టీ స్థానాన్ని జిల్లా కాంగ్రెస్ పార్టీ రైతు నాయకులు పత్తి కృష్ణారెడ్డి సైతం టికెట్ ఆశిస్తున్నారు. ఇది ఇలా ఉండగా ఈరోజే జమ్మికుంట నుండి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గూడెపు సారంగపాణి, మరో జిల్లా కాంగ్రెస్ నాయకులు సాయిని రవి వేరు వేరుగా టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు.

## వంతెన నిర్మాణ పనులు పరిశీలించిన ఈఈ

**పెగడపల్లి - ప్రభాతవార్త :**



మండలంలోని ఐతపల్లి గ్రామ శివారులో రాళ్ల చెరువు వద్ద నూతనంగా నిర్మిస్తున్న వంతెన నిర్మాణ పనులను శుక్రవారం ఈఈ రెహమాన్ పరిశీలించి పలు సూచనలు చేశారు. పనులు త్వరితగతిన పూర్తి చేసి వంతెనను వాడుకలోకి తీసుకరావాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. నాయకులు గోలి సురేందర్ రెడ్డి, సర్పంచ్ జిట్టబోయిన కొండయ్య, వార్డు సభ్యులు జెరిపోతుల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# మాయ మాటల కెసిఆర్ ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెబుతారు

**- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ - కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు**

గోదావరిఖని, ప్రభాతవార్త.



మాయ మాటలతో ఏనాడూ ప్రభుత్వాన్ని నడిపించలేమని, కెసిఆర్ ప్రభుత్వానికి ఈసారి తెలంగాణ ప్రజలు తగిన బుద్ధి చెబుతారని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. ట్రాక్టర్ డ్రైవర్స్ అండ్ లేబర్స్ అసోసియేషన్ సభ్యులు కార్పొరేటర్ మహంకాళి స్వామి, నాయకులు ఉమ్మెంతుల దేవేందర్ రెడ్డి, మేకల పోశం యాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరారు. దాదాపు 400 మంది కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి శుక్రవారం కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పాలనతో ప్రజలు విసుగు చెందారని, ఇక రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. నిరంతరం ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. రామగుండంలో కాంగ్రెస్ జెండాను ఎగురవేసేందుకు కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్పొరేటర్లు కాల్వ లింగస్వామి, మహంకాళి స్వామి, ఎండి.ముస్తాఫా, గట్ల రమేష్, మారెల్లి రాజిరెడ్డి, చుక్కల శ్రీను, సాంబమూర్తి, నాయిని ఓదెలు, కొప్పుల శంకర్, దూళికట్ట సతీష్, ట్రాక్టర్ అసోసియేషన్ నాయకులు ప్రవీణ్ రావు, గొరయ్య, రాజయ్య, సతీష్, క్రాంతి, నక్క శ్రీకాంత్, వెంకటస్వామి, సుదర్శన్, పురన్, నజీమొద్దిన్, కొటం సతీష్, కుడిదల శివ, సిరిశెట్టి సతీష్, ప్రవీణ్, శాంతి కుమార్, సురేష్, దాసరి విజయ్ తదితరులున్నారు.

# పెద్దపల్లి టికెట్ బొద్దుల లక్ష్మణ్‌కు కేటాయించాలి

**- యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు మేర్గు యాదగిరి**

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



పద్మశాలీయులకు రాజకీయ అవకాశం కల్పించి, పెద్దపల్లి బిఆర్ఎస్ పార్టీ టికెట్ పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, వ్యాపార వేత్త, యువకుడు, విద్యావేత్త, జూలపల్లి జడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్‌కు కేటాయించాలని జూలపల్లి మండల పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో స్థానిక మార్కండేయ దేవాలయంలో సంఘ సమావేశం ఏర్పాటు చేయగా, కార్యక్రమానికి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు మేర్గు యాదగిరి హాజరై విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా పద్మశాలీయులు 40లక్షలకు పైగా ఉన్నప్పటికీ బిఆర్ఎస్‌ప్రభుత్వం పద్మశాలీయులను గుర్తించకపోవడం మంచిది కాదని అన్నారు. సిరిసిల్లలో కెటిఆర్ పద్మశాలి ఓట్లతోనే గెలిచాడని మర్చిపోవద్దని అన్నారు. కోరుట్ల, జగిత్యాల తదితర ప్రాంతాలలో పద్మశాలీయుల ఓటర్ల శాతం అత్యధికంగా ఉన్నప్పటికీ అక్కడ కూడా పద్మశాలీయులకు టికెట్ కేటాయించకుండా అగ్రవర్ణాలకే కేటాయించి, పద్మశాలీయుల ఓట్లతో గెలిచి మమ్మల్ని రాజకీయంగా అణగదొక్కుతున్నారని పేర్కొన్నారు. ఛలో కోరుట్ల రాజకీయ యుద్ధ భేరి ద్వారా తమ సత్తా చాటినప్పటికీ పద్మశాలీయులను విస్మరించడం, రానున్న ఎన్నికలలో పద్మశాలీలు అందరం ఏకతాటిపైకి వచ్చి ముందుకు సాగుతామని అన్నారు. పెద్దపల్లిలో ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పద్మశాలీయులకు ఒక్క కమ్యూనిటీ హాల్, స్థలం కానీ ఇంత వరకు కేటాయించకపోవడం చూస్తే దాసరికి పద్మశాలీయులపై ఉన్న ప్రేమ అర్థమవుతుందని అన్నారు. రానున్న ఎన్నికల్లో పెద్దపల్లిలో పద్మశాలి జిల్లా సమావేశం ఏర్పాటు చేసి, తమ కార్యాచరణను వివరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బాలింగల హనుమయ్య, యువజన సంఘం మండల అధ్యక్షుడు మేర్గు రమేష్, అందె తిరుపతి, చిప్ప శంకరయ్య, సుంకనపల్లి భూమయ్య, చిప్ప శ్రీకాంత్, అందె రాజయ్య, దొంతుల రాజమల్లయ్య, సిరిపురం కనకయ్య, బొద్దుల నారాయణ, బండి రాంనారాయణ, బూర్ల లక్ష్మీనారాయణ, వెంగల అంజయ్య తదితరులున్నారు.

# విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో సామూహిక వరలక్ష్మి వ్రతం

గోదావరిఖని, ప్రభాతవార్త.

గోదావరిఖని కోదండ రామాలయంలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో సామూహిక వరలక్ష్మి వ్రతంను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పారిశ్రామిక ప్రాంతంలోని మాతృమూర్తులు 300 మంది ఈ వ్రతంలో పాల్గొన్నారు. విశ్వహిందూ పరిషత్ అధ్యక్ష, కార్యదర్శులు మాతృశక్తి ప్రముఖులు మాట్లాడుతూ సామూహిక వరలక్ష్మి వ్రత కార్యక్రమం పారిశ్రామిక ప్రాంతంలో పెద్ద ఎత్తున జరుపుకోవడం అందరికీ ఆనందకరం, సంతోషకరమైందని, అమ్మవారి కటాక్షం, అమ్మవారి ఆశీస్సులు ప్రతీ హిందూ బంధువులపైన ఉండాలని వేడుకున్నారు. కార్యక్రమంలో విహెచ్‌పి జిల్లా అధ్యక్షులు మాధవరపు వెంకటరావు, జిల్లా కార్యదర్శి అయోధ్య రవీందర్, జిల్లా కోశాధికారి నేరెడుకొమ్మ వెంకటస్వామి, గోరక్ష ప్రముఖ్ ఇసంపల్లి వెంకన్న, మాతృ శక్తి సంయోజక జ్యోతి, నగర కార్యదర్శి భజరంగ్ దళ్ జిల్లా సంయోజక్ సంపత్ యాదవ్, కుంభవర్ దిగంబర్, కుంక అన్నపూర్ణమ్మ, మమత, కోట తిరుమల, పొన్నం అంజయ్య, భవానీ, సురేందర్, కాసా సత్యనారాయణ,



కొండ పర్తి లింగన్న, సంపత్ గౌడ్, అడిగొప్పుల రాజు, మద్దెల శ్రీనివాస్‌తోపాటు తదితరులున్నారు.

# మొట్టమొదటి పోలింగ్ ఆఫీసర్ మేరే

**- ఆర్డీఓ ఆనంద్ కుమార్**

**పద్దెనిమిది సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలి**

**-ఎంఆర్ఓ గణేష్**

ముస్తాబాద్, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని రైతు వేదికలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో బూత్ లెవల్ పోలింగ్ ఆఫీసర్లకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆర్డీఓ ఆనంద్ మాట్లాడుతూ ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు మిమ్మల్ని బిఎల్ఓలుగా నియమించామని, ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో ఎందరు ఆఫీసర్లు ఉన్నా మీరే మొట్ట మొదటి పోలింగ్ ఆఫీసర్ అని బిఎల్ఓలను ఉద్దేశించి అన్నారు. బాధ్యతాయుతమైన అధికారులుగా నియమించబడినందుకు విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించవద్దని, అక్టోబర్ ఒకటి నాటికి 18 ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరికి ఓటు హక్కు కల్పించడానికి కృషి చేయాలని, ఫారం నెంబర్ 6, 7, 8లను క్షుణ్ణంగా పరిశీలించి, దగ్గరుండి డాటా ఎంట్రీ చేయించాలని సూచించారు. సమావేశానికి పదకొండ మంది బూత్ స్థాయి అధికారులు హాజరు కాకపోవడంతో ఆర్డీఓ ఆగ్రహం వ్యక్తం చేశారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, ఎలక్షన్ విధుల్లో అలసత్వం వహిస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. సెప్టెంబర్ 19వ తేదీ వరకు దరఖాస్తులను స్వీకరించాలని, అక్టోబర్ 4వ తేదీన ఓటరు జాబితా పబ్లిష్ చేయబడుతుందని తెలిపారు. ఎంఆర్ఓ గణేష్ మాట్లాడుతూ మునుముందు ఉన్న 570 టార్గెట్‌ను రీచ్ అయ్యేలా కృషి చేయాలని, మీకు విధి నిర్వహణలో ఎలాంటి అనుమానాలు ఉన్న మమ్మల్ని అడిగి నివృత్తి చేసుకోవాలని కోరారు. ఎంపిడిఓ రమాదేవి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు చాలా కీలకమైందని,



దాని ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకొని విధులను నిర్వహించాలని, ఓటరు నమోదు సరిగా జరిగితేనే ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ ఆనంద్ కుమార్, ఎంఆర్ఓ గణేష్, ఎంపిడిఓ రమాదేవి, ఆర్ఐ శ్యాం, సిబ్బంది నరేష్, బూత్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త

## మౌళిక సదుపాయాలు మెరుగుపరచాలని డైరెక్టర్‌కు వినతి

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగేణి కార్మికులకు మౌళిక సదుపాయాలు మెరుగు పరచాలని డైరెక్టర్ (పా) బలరాం నాయక్‌కు సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని యూనియన్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య శుక్రవారం అందజేశారు. కార్మిక బస్తీలలో నివాసముంటున్న క్వార్టర్స్ మెయింటెనెన్స్, రూఫ్ లీకేజీలు, సైడ్ డ్రైనేజీలు, స్ట్రీట్ లైటింగ్స్, అంతర్గత రోడ్లు, విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతరం పవర్ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వినతి అందించిన వారిలో నాయకులు ఆకుల హరిణ్, సాయవేణి తిరుపతితోపాటు పలువురున్నారు.

## క్వార్టర్ల కౌన్సెలింగ్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



స్థానిక సిఇఆర్ క్లబ్‌లో సింగరేణి ఆర్జీ 2 ఏరియా, జిడికె 11, ఓసిపి 1 ఉద్యోగులలో ఇంత వరకు క్వార్టర్ లేని ఉద్యోగులకు, ఛేంజ్ ఆఫ్ క్వార్టర్స్ కౌన్సెలింగ్‌లను శుక్రవారం నిర్వహించారు. ఈ కౌన్సెలింగ్‌లో 574 క్వార్టర్లకు గాను 148 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగా, కౌన్సెలింగ్‌కు 69 మంది హాజరయ్యారు. అందులో 42 మంది క్వార్టర్లను తీసుకున్నారు. కార్యక్రమంలో ఎస్ఓటూజిఎం అబ్దుల్ సలీం, టిబిజికెఎస్ ఏరియా ఉపాధ్యక్షులు ఐలి శ్రీనివాస్, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, ఇఇ సివిల్ ప్రతాపగిరి రాజు, డివైపిఎం వేణుగోపాల్ తదితరులున్నారు.

## సిసి కెమెరాల ఏర్పాటుకు కృషి చేస్తున్న ఎస్ఐ శేఖర్

ముస్తాబాద్, ప్రభాతవార్త.



సిసి కెమెరాల ప్రాముఖ్యతను ముస్తాబాద్‌లోని వాణిజ్య వ్యాపారస్తులకు అవగాహన కల్పిస్తూ సిసి కెమెరాల ఏర్పాటు కృషి చేస్తున్నారు. అందులో భాగంగా గత వారం రోజుల క్రితం సుభాష్ నగర్ ముదిరాజ్ సంఘం వద్ద సిసి కెమెరాలు ప్రారంభించగా, శుక్రవారం దెక్కన్ ఛాయ్ వద్ద నిర్వాహకులు సిసి కెమెరాలు ఏర్పాటు చేయగా, వాటిని ఎస్ఐ శేఖర్ ప్రారంభించి, వారిని అభినందించారు. సిసి కెమెరాల ఏర్పాటుకు మండలంలోని వాణిజ్య వ్యాపారస్తులతో సహ పలువురు ముందుకు రావాలని కోరారు. అత్యవసర పరిస్థితుల్లో మండల ప్రజలు 100కు డయల్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ భూమయ్య, కానిస్టేబుల్ చంద్రశేఖర్ తదితరులున్నారు.

# సబ్బండా వర్గాల సంక్షేమమే ముఖ్యమంత్రి ధ్యేయం

**- చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్**

గంగాధర ప్రభాతవార్త: అభివృద్ధి సబ్బండా వర్గాల సంక్షేమమే తెలంగాణ రాష్ట్ర ధ్యేయమని చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్ అన్నారు. ఈ మేరకు గంగాధర మండలానికి సంబంధించిన 52 మంది లబ్దిదారులకు 52,06,032 రూపాయల విలువ గల కళ్యాణలక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని వర్గాల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి కెసిఆర్ పనిచేస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు. గతంలో ఆడపిల్లల పెళ్లి చేయాలంటే పేదవాళ్లు అప్పు చేసి పెళ్లి చేసేవారని టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి ఆడబిడ్డలకు మేనమామగా మారి ఒక లక్ష నూట పదహారు రూపాయలను పేద ప్రజలకు చెక్కుల రూపంలో నేరుగా ఇస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరి జీవితంలో వెలుగులు నింపేందుకు ఈ ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. కళ్యాణ లక్ష్మి షాదీముబారక్ పథకం ఆడబిడ్డలకు ఒక భరోసాగా ఉందని అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ అధినాయకత్వంలో పురపాలక మంత్రి కెటిఆర్ మార్గనిర్దేశకత్వంలో



రాష్ట్రం అభివృద్ధి సంక్షేమంలోదూసుకుపోతుందని తెలిపారు. దేశంలోఎక్కడా లేనివిధంగా అనేక పథకాలతో పేదలను అక్కున చేర్చుకున్నది తెలంగాణ ప్రభుత్వం ఒక్కటే అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామాల ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# బిజెపి బలోపేతానికి కలిసికట్టుగా పనిచేయాలి

**గుల్బర్గా ఎమ్మెల్యే బసవరాజు ముట్టిముడ్**


చొప్పదండి ప్రభాతవార్త: రాబోయే ఎన్నికలలో బూతుస్థాయి నుండి భారతీయ జనతాపార్టీ కార్యకర్తలు కలిసి కట్టుగా పనిచేసి పార్టీ బలోపేతానికి పాటుపడి పార్టీ అధికారంలోకి తీసుకురావడానికి కృషి చేయాలని కర్ణాటక రాష్ట్ర గుల్బర్గా ఎమ్మెల్యే బసవరాజు ముట్టిముడ్ అన్నారు. ఈ మేరకు పట్టణంలోని



అధ్యక్షులు మావురం సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన మండల విస్తృత స్థాయి సమావేశంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సుద్దాల దేవయ్య, రాష్ట్ర కార్యవర్గసభ్యులు మేకల ప్రభాకర్‌యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ, చొప్పదండి అసెంబ్లీ కన్వీనర్ శ్రావణ్‌కుమార్, కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యాక్షులు క్రిష్టారెడ్డి, మండల ఇంచార్జీ రామకృష్ణ, మండల అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, ఎంపిటిసిలు తోట కోటేష్, తిరుపతి, బిజెవైఎం జిల్లా ప్రధానకార్యదర్శి ఎడవల్లి శశిదర్ రెడ్డి, ఉపసర్పంచ్ కిట్టుగౌడ్, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యాక్షులు సంపత్, మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యాక్షురాలు చైతన్య, మండల ప్రధాన కార్యదర్శి గంకిడి వెంకటరమణారెడ్డి, మోర్చా అధ్యక్షులు శక్తి కేంద్ర ఇంచార్జీలు సీనియర్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## డిగ్రీ భవనాన్ని జూనియర్ కళాశాలకు ఇవ్వాలని వినతి

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణంలోనిడిగ్రీ కళాశాల పక్క భవనాన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు కేటాయించాలని చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్‌ను కళాశాల ప్రిన్సిపాల్ శరత్‌బాబు కోరారు. ఈ మేరకు ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనం పూర్తిగా శిథిలావస్థలో ఉందని డిగ్రీ కళాశాల చొప్పదండిలో రద్దు కావడంతో ఆ కళాశాల పక్క భవనాన్ని జూనియర్ కళాశాలకు కేటాయించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి ఉన్నతాధికారులతో మాట్లాడి డిగ్రీ భవన కేటాయింపుకు కృషి చేస్తానని అన్నారు.

## రెండు రోజులు ఓటర్ నమోదుకు అవకాశం

చొప్పదండి ప్రభాతవార్త: భారత ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఓటర్ నమోదును ఈనెల 26 నుండి 27 వరకు రెండు తేదీలలో నిర్వహిస్తున్నట్లు మండల తహసీల్దార్ జక్కని నరేందర్ తెలిపారు. ఈ మేరకు మండల పరిధిలోని అన్ని బూత్ స్థాయిలలో బిఎల్ఓలు అందుబాటులో ఉంటారని తెలిపారు. 01.10.2023 నాటికి 18 సంవత్సరాలు నిండినవారు ఓటరుగా విధిగా నమోదు చేసుకోవాలని కోరారు. ఈ అవకాశాన్ని అర్హత గల యువకులు వినియోగించుకోవాలని సూచించారు.

## వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయాలంటూ వినతి

ధర్మపురి,ప్రభాతవార్త : వైశ్య కులస్తుల్లో చాలా మంది పేదవారు ఉన్నారని,వారి సంక్షేమం కోసం వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని,అలాగే పేద వైశ్యులకు వైశ్య బంధు పథకాన్ని ప్రవేశపెట్టాలని కోరుతూ స్థానిక వైశ్యసంఘనాయకులు శుక్రవారం తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా పలువురు వైశ్య సంఘ నాయకులు మాట్లాడుతూ నిరుపేదలైన వైశ్యులు ఏదైనా వ్యాపారం చేసుకోవాలంటే ఆర్థిక పరంగా ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని,అలాంటి వారికి ప్రభుత్వం ఏదైనా వ్యాపారం చేసుకోవడానికి సహకారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వైశ్య సంఘం నాయకులు మురికి శ్రీనివాస్,కూరగాయల సంతోష్,జక్కు రవీందర్,జక్కు పద్మ,గందె పద్మ,ఎఎంసి డైరెక్టర్ అక్కనపెల్లి సునీల్,ముత్యపు రమేష్,రంగ శంకరయ్య,చౌదారపు సతీష్,గునిశెట్టి రవీందర్,తదితరులు పాల్గొన్నారు.

## వంద మందికి అన్నదానం

చొప్పదండి ప్రభాతవార్త:



జిల్లా మున్సిపల్ కౌన్సిల్ ఫోరం చైర్మెన్ చొప్పదండి పట్టణ 6వ వార్డు కౌన్సిలర్ వడ్లూరి గంగరాజు వారి కుమారుడు రిత్విక్ జన్మదినం సందర్భంగా సుమారు 100 మంది బిక్షాటన చేసే వారికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి సంవత్సరం వారి పిల్లల పుట్టినరోజు సందర్భంగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం హర్షనియమని సామాజిక కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు సామాజిక కార్యకర్తలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## చొప్పదండిలో మరోసారి రవిశంకర్‌దే విజయం

**- బిఆర్ఎస్ బిసి సెల్ అధ్యక్షులు మావురపు మహేష్**

చొప్పదండి ప్రభాతవార్త:



ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనలో ప్రజలు ఎంతోసంతోషంగా ఉన్నారని తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి ఎన్నో మంచి పథకాలను మనకు అందించిన మహనుబావులని చొప్పదండి బిఆర్ఎస్ బిసి సెల్ అధ్యక్షులు మావురపు మహేష్ అన్నారు. వివిధ రాష్ట్రాల నుండి తెలంగాణ అభివృద్ధి చూసి వలసలు వస్తున్నారని, మరోకసారి కాబోయే ముఖ్యమంత్రి కెసిఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. రుణమాఫీ, రైతుబంధు, రైతుబీమా, కళ్యాణలక్ష్మి, షాదిముబారక్, దళితబంధు, బిసి బంధు, గృహలక్ష్మి, పెన్షన్ ఇంకా ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ప్రజలను ఆదుకుంటున్న కెసిఆర్‌కు, కెటిఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు. రవిశంకర్ ఆధ్వర్యంలో చొప్పదండి నియోజక వర్గం అభివృద్ధి జరుగుద్దని రెండవసారి చొప్పదండి ఎమ్మెల్యేగా సుంకె రవిశంకర్ కు టికెట్ కేటాయించినందుకు ముఖ్యమంత్రి కెసిఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# చొప్పదండి వార్త



## జ్ఞాన సరస్వతి ఆలయంలో వరలక్ష్మి పూజలు

చొప్పదండి ప్రభాతవార్త:



పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో శ్రావణమాసం సందర్భంగా వరలక్ష్మి వ్రతాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో సాయంత్రం ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు. పలువురు మహిళలకు గాజులు, వస్త్రాలు, పూలు, పండ్లు ఈ సందర్భంగా వాయి నాలుగా అందజేశారు. ఆలయ అర్చకులు సింహచలం జగన్‌మోహన్‌స్వామి, శ్రీబాష్యం నవ్యకుమార్‌లు ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు.

## నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు

చొప్పదండి ప్రభాతవార్త:




పట్టణంలోని రిసోర్స్ పర్సన్ యూనియన్ కమిటి సభ్యులు చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్‌ను కలిసి తన భవననిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరాగా సానుకూలంగా స్పందించి 7.60 లక్షల రూపాయలు మంజూరు చేశారు. గత కొద్దికాలంగా ఎమ్మార్వో ఆఫీస్ పక్కన ఉన్న బిల్డింగ్‌లో తమ గ్రామ సంఘాల నిర్వహణను చేస్తున్నామని ఆ భవనము స్లాబు లీకేజి కావడంతో కొత్తబిల్డింగ్ నిర్మించేందుకు నిధులు కోరారు. వెంటనే స్పందించి ఎమ్మెల్యే మంజూరు చేయగా వారు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ముందస్తు రాఖీ వేడుకలలో భాగంగా ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌కు ఆర్‌పి ల సంఘాల ఆధ్వర్యంలో రాఖీలను కట్టారు.

## ఆధ్యాత్మిక పరివర్తనతో మానసిక ఉల్లాసం

**- సిద్దార్థ విద్యాసంస్థల అదినేత దాసరి శ్రీపాల్‌రెడ్డి**

చొప్పదండి ప్రభాతవార్త:



విద్యార్థులు ఆధ్యాత్మిక పరివర్తనను అలవర్చుకుంటే మానసిక ఉల్లాసం కలుగుతుందని సిద్దార్థ విద్యా సంస్థల అదినేత దాసరి శ్రీపాల్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని సిద్దార్థ ఇంగ్లీష్‌మీడియం పాఠశాల, కరీంనగర్ నగరంలోని మంకమ్మతోట, భగత్‌నగర్ బ్రాంచిలలో శ్రావణ మాసం వరలక్ష్మీవ్రతం సందర్భంగా ఆయా విద్యాసంస్థలలో విద్యార్థులతో ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించి మాట్లాడారు. విద్యార్థులకు భక్తిబావం ఉంటే సమాజంలో పురోభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయులు బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# సెంటినరీ కాలనీలో ఘనంగా బీపీ మండల్ జయంతి వేడుకలు



**రామగిరి-ప్రభాతవార్త**

రిజర్వేషన్ పితామహుడు బీహార్ మాజీ ముఖ్యమంత్రి బిందేశ్వరి ప్రసాద్ మండల్ 105వ జయంతి వేడుకలను శుక్రవారం సెంటినరీకాలనీలో బిఆర్ఎస్ పట్టణ అద్యక్షుడు కాపురబోయిన భాస్కర్ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్ బీపీ మండల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం వారు మాట్లాడుతూ బీపీ మండల్ ఓబీసీ రిజర్వేషన్‌ల కోసం చేసిన కృషిని కొనియాడారు. బీహార్ లో జమీందార్ కుటుంబంలో జన్మించినప్పటికి నిరంతరం పేద ప్రజల కోసమే ఆయన పరితపించాడని పేర్కొన్నారు. రాజకీయాల్లో విలువలకు ప్రాధాన్యత ఇచ్చే బీపీ మండల్ తన ముఖ్యమంత్రి పదవిని సునాయాసంగా వదులుకుని పేదల పక్షాన నిలిచారని తెలిపారు. రాజకీయాల్లో యువతకు బీపీ మండల్ ఆదర్శప్రాయుడని, ఆయన స్పూర్తిని యువతలో రేకెత్తించడానికి జెడ్పీచైర్మన్ పుట్ట మధూకర్ మంథనిలో ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేశారని తెలిపారు. అలాంటి మహనీయులను నిత్యం స్మరించుకోవాల్సిన అవసరం ఉందని, మంథనిలో మహనీయుల చరిత్రకు గత పాలకులు మసిపూస్తే పుట్ట మధూకర్ ఎమ్మెల్యే అయిన తర్వాత సమాజం కోసం పాటుపడిన నిజమైన మహనీయులెవరనేది ప్రజలకు అవగాహన వచ్చిందని తెలిపారు. బీపీ మండల్ లాంటి మహనీయుల ఆశయాలను కొనసాగిస్తూ యువత ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాడి కౌశిక్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలవాలని ఓ వీరాభిమాని పాదయాత్ర



**వీణవంక, ప్రభాత వార్త:**

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ఇంటింటికి వెళ్ళి అందిస్తూ గత నాయకుల వలె కాకుండా నియోజకవర్గంలో ఆదర్శంగా నిలుస్తున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ హుజురాబాద్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి అధిక మెజార్టీతో గెలవాలని వీరాభిమాని మండలంలోని లస్మక్క పల్లి ఉప సర్పంచ్, వీణవంక మండల ఉప సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ శుక్రవారం వీణవంక మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర దేవాలయంలోని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, శ్రీనివాస్ లు మాట్లాడుతూ.... ప్రభుత్వ విప్, నియోజకవర్గ ఇంచార్జీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత ప్రజా సంక్షేమ పథకాలు అందించడంలో చేరువవుతూ అభివృద్ధి పనులు నిధుల మంజూరిలో దూసుకుపోతున్న మన అభ్యర్థిని ప్రజలు గెలిపించాలని కోరారు. ఈ పాదయాత్ర ఇల్లందకుంట మండలంలోని సీతారామ చంద్ర దేవాలయం వరకు కొనసాగుతుందని తెలిపారు. అనంతరం పాద యాత్రను ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, జడ్పిటిసి వనమాల సాధవ రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు రఘుపాల్ రెడ్డి, మాజీ విండో చైర్మన్ గంగాడి తిరుపతి రెడ్డి లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే రసమయిని కలిసిన సర్పంచ్ మురళీధర్‌రావు

**మానకొండూర్, ప్రభాతవార్త, ఆగస్టు 25 :**



మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్‌ను రాబోచే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ముఖ్యమంత్రి కేసీఆర్ ఇటీవల ప్రకటించడంతో శుక్రవారం మండల పరిధిలోని లింగాపూర్ గ్రామసర్పంచ్ పోలసాని మురళీధర్‌రావు, గ్రామ బిఆర్ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానం చేపట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్‌ను వరుసగా మూడోసారి అత్యధిక మెజార్టీతో గెలిపించు కుంటామని సర్పంచ్ మురళీధర్‌రావు, గ్రామబిఆర్ఎస్ నాయకులు తెలిపారు. గ్రామ అభివృద్ధికి కృషి చేసిన బిఆర్ఎస్ పార్టీకే గ్రామ ప్రజలందరు మద్దతు ఇవ్వనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు మోటం సమ్మయ్య, బిఆర్ఎస్‌వి యువనాయకులు గాలిపెల్లి సురేందర్, వాసాల సాయిచరణ్, ఆలేటి నరేష్, బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు తాళ్ల శేఖర్, శివాజి, యూత్ అధ్యక్షుడు తాళ్ల సాయికృష్ణా, బిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీప్రసన్నాంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు-పాల్గొన్న గ్రామసర్పంచ్ సతీష్‌రెడ్డి

**మానకొండూర్, ప్రభాతవార్త, ఆగస్టు 25 :**



మండలంలోని గట్టుదుద్దనపల్లి గ్రామంలో శుక్రవారం శ్రీప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో శ్రావణమాసం సందర్భంగా వరలక్ష్మి ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. దేవాలయంలో అర్చకులు గంగు మురళిధరశర్మ, రాజేష్ అధ్వర్యంలో కాలక్షేప మండపంలో వందమంది మహిళలతో కుంకుమపూజ, ప్రత్యేక పూజలను నిర్వహించారు. గ్రామ సర్పంచ్ సతీష్ రెడ్డి దంపతులు దేవాలయంలో ప్రత్యేక పూజలు చేపట్టారు. శ్రావణమాసం సందర్భంగా దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నర్సింగరావు, ఫౌండర్ ట్రస్టీ సభ్యులు ఆకుల గోపాల్‌రావు, గర్రెపల్లి శంకరలింగం, ఆలయ ఈవో నాగుల అనిల్‌కుమార్ ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కార్మికులు కష్టపడి లాభాలు తెస్తే

**గోదావరిఖని, ప్రభాతవార్త.**

కార్మికులు కష్టపడి సింగరేణికి లాభాలు తెస్తే తన జేబు నుంచి అప్పన్నంగా ఇచ్చినట్లు సిఎం కెసిఆర్ ప్రకటనలు చేస్తున్నారని ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ అన్నారు. సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 2వ గనిపై ఐఎన్‌టియుసి గేట్ మీటింగ్ శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎస్ఆర్, డిఎంఎఫ్‌టి నిధులంటూ వేల కోట్ల కార్మికుల సొమ్మును వాడుకున్న ఈ ప్రభుత్వం కార్మికులను ఏనాడూ పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు. కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం లాభాల్లో నడిచే సింగరేణి సంస్థను ప్రైవేట్ వ్యక్తులకు అప్పచెప్తుంటే రాష్ట్ర ప్రభుత్వం దానికి సహకరిస్తుందని, ఎనిమిదేళ్ల మోడీ ప్రభుత్వానికి అంటకాగిన కెసిఆర్ ప్రభుత్వం ఇప్పుడు దొంగ పోరాటాలు చేస్తున్నారని విమర్శించారు. టిబిజికెఎస్ గుర్తింపు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఎటు పోయాయని ప్రశ్నించారు. సింగరేణి ప్రైవేటీకరణపై అంత చిత్తశుద్ధి ఉంటే ఎమ్మెల్యే లతో అసెంబ్లీలో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా తీర్మాణం చేయించాలని అన్నారు. సింగరేణి కార్మికులకు ఐఎన్‌టియుసి ఎల్లప్పుడూ వెన్నంటి ఉంటుందని, హక్కుల సాధన, సమస్యల పరిష్కారం కోసం ముందుండి పోరాడుతుందని అన్నారు. సమావేశంలో నాయకులు సదానందం, నర్సింహ రెడ్డి, ధర్మపురి, సమ్మయ్య, అన్వేష్, అల్లావుద్దీన్, గూడేటి శ్రీనివాస్, సాగర్, జగన్మోహన్, ఎదులాపురం శ్రీనివాస్ తదితరులున్నారు

# వేములవాడ వార్త

## బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడికి సన్మానం

**వేములవాడటౌన్, ప్రభాతవార్త :**



బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా నియమితులైన గోపు బాలరాజును బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. బిజెపి రూరల్ మండల అధ్యక్షుడు జక్కుల తిరుపతి గోపు బాలరాజును శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రూరల్ మండలానికి రాష్ట్ర స్థాయిలో అవకాశం ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. వేములవాడలో బిజెపి జెండా ఎగురవేసే విధంగా మరింత ఉత్సాహంగా కలిసి పనిచేస్తామన్నారు. వారి వెంట మండల ప్రధాన కార్యదర్శి చెట్టిపల్లి రవికిషోర్, ఉపాధ్యక్షులు ఎగుర్ల అనిల్, కిసాన్ మోర్చా అధ్యక్షులు గొల్లపల్లి వెంకటేష్, ఓబిసి ఉపాధ్యక్షులు ఏడుమ్యాకల మధుకర్ పాల్గొన్నారు.


## ఈ నెల 29న రాజన్న ఆలయ హుండిల లెక్కింపు

**వేములవాడ ప్రభాతవార్త:**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి ఆలయంలో ఈనెల 29న రాజన్న ఆలయ హుండిల లెక్కింపు నిర్వహిస్తామని ఆలయం ఏఇఒ హరికిషన్ తెలిపారు. ఆలయంలోని ఒపెన్ స్లాబ్‌లో సిసి కెమెరాలు, ఎస్పిఎఫ్ పోలీసులు బందోబస్తు మధ్య దేవస్థాన సిబ్బంది స్వచ్ఛంద సంస్థల సభ్యులతో లెక్కింపు జరుగుతందని అన్నారు.

## వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యాక్షులుగా నేరెళ్ల శ్రీదర్ గౌడ్

**వేములవాడ ప్రభాతవార్త:**



వేములవాడ కాంగ్రెస్ పార్టీ పట్టణ ఉపాధ్యాక్షులుగా నేరెళ్ల శ్రీదర్ గౌడ్, బిసి సెల్ పట్టణ ఉపాధ్యాక్షులుగా మెండే రాజులను నియమిస్తూ నియామక పత్రాన్ని శుక్రవారం పట్టణ కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు సాగరం వెంకటస్వామి అందజేశారు. ఈ సందర్భంగా నేరెళ్ల శ్రీదర్ గౌడ్, రాజు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకురావడానికి సహాయశక్తుల కృషి చేస్తానన్నారు. వచ్చే శాసనసభ ఎన్నికల్లో వేములవాడ నియోజకవర్గానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని బారీ మెజార్టీతో గెలిపించుకుంటామని అన్నారు. తన నియామకానికి సహకరించిన మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్ గౌడ్, రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు ఆది శ్రీనివాస్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు సాగర వెంకటస్వామి, ప్రత్యేకమైన కృతజ్ఞతలుతెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిలుక రమేష్, కూరగాయల కొమురయ్య, కనికరపు రాకేష్, నాగుల రాముగౌడ్, పోతుగంటి వెంకన్న, దాడి మల్లేశం, మండే రాజు, పబ్బ శ్రీనాథ్, తదితరులు పాల్గొన్నారు.

# మంథనిలో వైభవంగా వరలక్ష్మి శుక్రవారం వేడుకలు

### - భక్తులతో కిటకిటలాడిన మహాలక్ష్మి దేవాలయం

మంథని - ప్రభాతవార్త



శ్రావణమాసం రెండవ శుక్రవారం వరలక్ష్మి శుక్రవారంగా కొలుస్తూ భక్తులు ప్రత్యేక పూజలు వ్రతాలు నిర్వహిస్తారు. దీనిలో భాగంగా పట్టణలోని శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవాలయంలో తెల్లవారుజామునుండే భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో అమ్మవారిని పూజించారు. ఈ సందర్భంగా అమ్మవారికి మహిళలు ఒడిబియ్యం నింపటంతో పాటు కుంకుమార్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో మహిళలు తరలిరావటంతో దేవాలయం పాలకమండలి చైర్మన్ మార్వాక చంద్రకళ రమేశ్‌తో పాటు డైరక్టర్లు నీలం రమేష్, కాయితోజు సమ్మయ్య, పోతరాజు వెంకటలక్ష్మి సమ్మయ్య, బడికెల శ్రీనివాస్, కొత్త బాలయ్య, బత్తుల విజయలక్ష్మి, దేవాలయం అర్చకులు మార్వాక ప్రశాంత్ దగ్గరుండి భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకున్నారు. అదేవిధంగా అర్చకులు ప్రశాంత్‌శర్మ ఆధ్వర్యంలో మహిళలకు కుంకుమార్చన చేయించారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్న భక్తులు పసుపు, కుంకుమలతో పాటు సారే,గాజులు, పుష్పాలు, సుగంధ ద్రవ్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. సాయంత్రం నుండి రాత్రి వరకు అమ్మవారికి సహాస్త్ర దీపాలంకరణ, ప్రత్యేక భజనలు నిర్వహించారు. మహిళా పోలీసులతో దేవాలయంలో భక్తుల తోపులాటలు జరుగకుండా చర్యలు తీసుకున్నారు. మంథని పట్టణం నుండే కాకుండా ఇతర ప్రాంతాలకు చెందిన మహిళా భక్తులు అనేక మంది తరలివచ్చారు. ఈ సందర్భంగా మహాలక్ష్మి అమ్మవారి దేవాలయాన్ని వివిధ రకాల పుష్పాలతో అందంగా అలంకరించారు.

# మంథని ప్రజలు మళ్లీ శ్రీదర్‌బాబును ఎమ్మెల్యేగా ఎన్నుకుంటారు

### - కాంగ్రెస్ పార్టీ గురించి మాట్లేడే నైతికహక్కు పుట్ట మదుకు లేదు

మంథని - ప్రభాతవార్త



బిఆర్ఎస్ నాయకులు ఎన్ని అబద్దాలు అసత్యాలు ప్రచారంచేసినా నిత్యం కాంగ్రెస్ పార్టీని ఆడిపోసుకున్నా వచ్చే ఎన్నికల్లో మంథని నియోజకవర్గం ప్రజలు ఎమె ్మల్యేగా శ్రీధర్‌బాబును అత్యధిక మోజార్టీతో గెలిపించుకుంటారని కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి వేల్పుల రాజు పేర్కొన్నారు. శుక్రవారం మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బిఆర్ఎస్ టికెట్ వచ్చిన సందర్భంగా జరిగిన ర్యాలీలో తమ నాయకుడు శ్రీధర్‌బాబును ఇష్టారీతిలో మాట్లాడి జడ్పీ చైర్మన్ పుట్ట మధు వాఖ్యలను తాము ఖండిస్తు్న్నామని ఆయన అనా ్నరు. నిత్యం ్రజల్లో ఉండి ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ అభివృద్ధిలో ముందుకు తీసుకెలుతున్న ఎమ్మెల్యే శ్రీదర్‌బాబు వెంట నియోజకవర్గం ప్రజలు ఉన్నారని ఆయన అన్నారు. పుట్ట మదుకు దమ్ముంటే చేసిన అభివృద్దిని ప్రజలకు చెప్పి ఓట్లు అడుగాలని కాని తమ నాయకున్ని తిడితే ఓట్లు రావని ఉన్న ఓట్లు పోతాయని ఆయన అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలు మంథనిలో ఎంతమంది ఇచ్చారో లిస్టు బయటపెట్టాలన్నారు. దళితబంధు, బిసి బంధు, డబుల్‌బెడ్‌రూం ఇండ్లు ఎవరెవరికి ఇచ్చారో చెప్పాలన్నారు. కేవలం కొద్దిమంది బిఆర్ఎస్ కార్యకర్తలకు ప్రభుత్వ సంక్షేమపథకాలు ఇస్తే నియోజవర్గంలోని ప్రజలందరికి ఇచ్చినట్లేనా అని ఆయన ప్రశి ంచారు. మరోసారి కాంగ్రెస్ నాయకులపైన కాని ఎమ్మెల్యేపైన కాని తప్పుడు వాఖ్యలు చేస్తే సహించేది లేదన్నారు. జడ్పీచైర్మన్ చైర్మన్ పుట్ట మదు మంథని నియోజకవర ్గంలో చేసిన వ్యవహారాలు అన్ని త్వరలో కరపత్రాల ద్వార ప్రజలకు వివరించటం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో సింగిల్‌విండో డైరక్టర్ రావికంటి సతీష్, నాయకులు లైశెట్టి రాజు, పార్వతి కిరణ్‌పటేల్, దొరగోర్ల శ్రీనివాస్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## దాడిచేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి

మంథని - ప్రభాతవార్త



తమ వ్యవసాయ భూమిలో వ్యవసాయ పనులు చేసుకుంటున్న తమపైన కారంపోడి చల్లి కర్రలతో దాడిచేసిన వారిపైన చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ భాదితులు రాజమల్లు తమ కుటుంబసభ్యులతో కలసి వేడుకున్నాడు. శుక్రవారం మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ముత్తారం మండలం కేశనపెల్లి గ్రామానికి చెందిన రాజమల్లు తన వ్యవసాయ భూమిలో కూలీలతో పాటు వరినాట్లు పెడుతున్న సమయంలో ఇదే గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు పల్లె రాము, లక్ష్మణ్, జంగపల్లి రాజేశ్వరి వీరు ముగ్గురు కారంపొడి తీసుకవచ్చి తనపైన తనకుటుంబ సభ్యులపైన పోసి కర్రలతో దాడిచేశారని ఆయన తెలిపారు. తమపైన దాడిచేసిన సమయంలో కూలీలు అందరు చూశారన్నారు. తమకు జరిగిన అన్యాయంపైన న్యాయం చేయాలని దాడిచేసిన వారిపైన చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఆయన వేడుకున్నారు.

# బిపి మండల్ కృషితోనే బిసిలకు రిజర్వేషన్ దక్కింది

మంథని - ప్రభాతవార్త



దేశవ్యాప్తంగా బిసిలకు రిజర్వేషన్ ఫలితాలు దక్కాయంటే కేవలం బిపి మండల్ చేసిన కృషి ఫలితమేనని జడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్ అన్నారు. శుక్రవారం బిపి మండల్ 105వ జయంతిని పురస్కరించుకుని మంథని పట్టణంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 52శాతానికి పైగా ఉన్న బిసిలు అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నారని వీరికి జనాభా శాతం ప్రకారం ఆయా రంగాల్లో రిజర్వేషన్ కల్పిస్తే తప్ప బిసిల జీవితాలు బాగుపడయని భావించి దేశవ్యాప్తంగా బిసిలకు న్యాయం చేయటానికి తీవ్రంగా బిపి మండల్ కృషిచేశాడన్నాడు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్, మండల బిఆర్ఎస్ అద్యక్షుడు ఏగోలపు శంకర్‌గౌడ్, ఎంపిపి కొండ శంకర్, సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, సర్పంచ్ ల ఫోరం కన్వీనర్ కనవేన శ్రీనివాస్‌తో పాటు మున్సిపల్ కౌన్సిలర్లు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# మంథని వార్త

## కోటి వృక్షార్చన కార్యక్రమానికి స్థల పరిశీలన

మంథని రూరల్ - ప్రభాతవార్త



స్వతం త్ర్య భారత వజ్రోత్సవ కోటి వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా ఈనెల 26న మంథనిలోని గురుకుల పాఠశాలలో నిర్వహించే కార్యక్రమం కోసం శుక్రవారం మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్ స్థల పరిశీలన చేశారు. ఈ కార్యక్రమానికి జడీ ్ప చైర్మన్ పుట్ట మధు, మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ కార ్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్‌తో పాటు మున్సిపల్ కమీషనర్ సతీష్ పాల్గొన్నారు.

## ధర్మపురి అసెంబ్లీ అభ్యర్థిగా దరఖాస్తు పత్రాలను అందజేసిన గుమ్మడి

గోదావరిఖని, ప్రభాతవార్త.



తెలంగాణ శాసన సభ ఎన్నికల్లో ధర్మపురి నియోజక వర్గం నుంచి అభ్యర్థి దరఖాస్తు పత్రాలను గాంధీ భవన్‌లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఐఎన్‌టియుసి ఉమ్మడి రాష్ట్రాల ఉపాధ్యక్షులు గుమ్మడి కుమారస్వామి శుక్రవారం అందజేశారు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మేడారం నియోజక వర్గం నుంచి పోటీ చేసి సింగరేణి ఉద్యోగం 12 ఏళ్ల సర్వీస్ కొల్పోయారు. కాంగ్రెస్ పార్టీ ఫండ్ రిటర్న్ ఇచ్చి ఏకైక నాయకులు, విద్యార్థి దశ నుంచి కాంగ్రెస్ పార్టీలో ఉంటూ 30 ఏళ్ల కన్నా ఎక్కువ కాంగ్రెస్ పార్టీలో పని చేసిన నాయకునిగా తనకు అనుభవం ఉందని, తనకు అవకాశం కల్పించాలని ఆకాంక్షించారు.

## సిఎం కెసిఆర్‌కు పలు సమస్యలపై విన్నవించిన రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం నియోజక వర్గంలో నెలకొన్న పలు సమస్యలను సిఎం కెసిఆర్‌కు రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ హైదరాబాద్ స చివాలయంలో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి వి న్నవించారు. కృజి కమ్మి భూముల పట్టాలను ఇవ్వాలని, అ ంతర్గాంలోని 102 ఎకరాల్లో ఇండస్ట్రీయల్ పార్కు ఏర్పాటు చేయాలని, అదేవిధంగా నియోజక వర్గంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు డిఎంఎఫ్‌టి నిధులను, పాలకుర్తి మండలంలోని ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ కాంప్లెక్స్ నిధులను, పుట్నూర్‌లో వ్యవసాయ మార్కెట్ నిధులను మంజూరు చేయాలనని కోరగా, సిఎం కెసిఆర్ సానుకూలంగా స్పందించి, సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారని ఎమ్మెలత్యే తెలిపారు. రామగుండం నియోజక వర్గ అభివృద్ధికి సహాయ, సహకారాలు అందిస్తున్న సిఎం కెసిఆర్‌కు ఈ సందర్భంగా ఎమ్మెల్యే చందర్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# వెనుకబడిన వర్గాల స్ఫూర్తిదాత బిపి మండల్

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండల కేంద్రంలో ప్రాథమిక పాఠశాలలో బిసి రిజర్వేషన్ల పితామహుడు, వెనుకబడిన వర్గాల స్ఫూర్తిదాత బిపి మండల్ 105వ జయంతి సందర్భంగా మండల్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు విక్కుర్తి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రెండవ జాతీయ వెనుకబడిన తరగతుల కమీషన్ అధ్యక్షుడు బిందేశ్వరీ ప్రసాద్ మండల్ బిసిలందరికీ మార్గ దర్శకుడని, బీహార్‌లో యాదవ వర్గంలో జన్మించి, సోషిత్ దళ్ అనే పార్టీని వెనుకబడిన, దళిత వర్గాల కోసం స్థాపించి బీహార్‌లో తొలి కాంగ్రెసేతర ప్రభుత్వాన్ని నెలకొల్పిన బిపి మండల్, సమాజంలో బిసిలు ఎదుర్కొంటున్న వివక్షను ప్రశ్నించి, ముఖ్యమంత్రి పీఠాన్ని సైతం వదులు కొన్నారన్నారు. వెనుకబడిన వర్గాల నుంచి ఒక చదువుకున్న వ్యక్తి తాను వచ్చిన సమాజ అభివృద్ధి గురించి, నిస్వార్థంగా, నిబద్ధతతో పని చేస్తే ఎలాంటి మార్పు ఉంటుందో ఉదాహరణ బిపి మండల్ జీవితమని, లోక్ సభ సభ్యుడిగా జనతా ప్రభుత్వం హయాంలో 1978లో రెండవ జాతీయ బిసి కమీషన్ సభ్యుడిగా బిసిల స్థితిగతులపై విస్తృత అధ్యయనం చేసి, 1980 డిసెంబర్‌లో నివేదిక సమర్పించారని, ఓబిసి రిజర్వేషన్లు 27శాతం సాధించారని, ఇంకా అనేక సిఫారసులను నేటికి కేంద్ర ప్రభుత్వాలు అమలు చేయకపోవడం దారుణమని, నాటికే 55శాతానికి పైగా బిసిల్లో 3,743



కులాలు ఉన్నాయని, సాధికారికంగా చెప్పారని, బిపి మండల్ సిఫారసు చేసిన 40అంశాల్లో ముఖ్యమైన జనగణనలో బిసి కులాల గణన నేటి బిసి ప్రధానిగా చెప్పుకుంటున్న మోడీ ప్రభుత్వం చేయాలని, బిసిలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని, కేంద్రంలో బిసి మంత్రిత్వ శాఖను సైతం ఏర్పాటు చేయాలని, అప్పుడే బిపి మండల్ వంటి మహనీయుడికి సరైన నివాళి అర్పించినట్లు అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ సభ్యులు మ్రి రాజు, పొంశెట్టి సురేష్, కోన సురేష్, యోగేందర్ తదితరులున్నారు.

## శుద్ధ జలం ద్వారానే రోగాలు దూరం

చందుర్తి, ప్రభాతవార్త.

స్వచ్ఛమైన నీటితో సర్వరోగాలు దూరం అవుతాయని ప్రతిమ వైద్య విజ్ఞాన సంస్థ అధినేత, ప్రతిమ ఫౌండేషన్ నిర్వాహకులు డాక్టర్ చెన్నమనేని వికాస్ రావు అన్నారు. చందుర్తి మండలం ఎన్గల్ గ్రామంలో ప్రతిమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నెలకొల్పిన ఉచిత మంచినీటి ప్లాంట్‌ను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వికాస్ రావు మాట్లాడుతూ గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన నీటిని అందించాలనే ఉద్దేశ్యంతో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ కోరిక మేరకు శుద్ధ జల కేంద్రాన్ని ఇవ్వడం జరిగిందని అన్నారు. గ్రామ ప్రజలకు శుద్ధ జలం ఎంతో అవసరమని అన్నారు. ఐదు సంవత్సరాల లోపు పిల్లలు మన దేశంలో డయేరియా వ్యాధితో మృతి చెందుతున్నారని అన్నారు. కరోనా కష్ట కాలంలో సంచార వైద్య శాలను ఏర్పాటు చేసి గ్రామ గ్రామాన ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ఎదగాలని అన్నారు. మహిళా సాధికారత కోసం ప్రతిమ ఫౌండేషన్ అనేక కార్యక్రమాలు నిర్వహిస్తుందని అన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే గ్రామస్తులు ఐక్యంగా ఉండాలని అన్నారు. వ్యవసాయానికి సాంకేతికత జోడిస్తే బాగుంటుందని అన్నారు. విద్యార్థులు క్రీడల్లో కూడా రాణించాలని అన్నారు. చేనేత, గీత, కుర్మ, కుమ్మరి, మేదరి కుల వృత్తులను ఆదుకుంటే పర్యావరణం కూడా బాగుంటుందని అన్నారు. మన దేశంలో నైపుణ్యాలు లేక నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారని అన్నారు. స్కిల్ ఇండియాను కేంద్ర



ప్రభుత్వం స్టార్ట్ చేసిందని, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను మాజీ గవర్నర్ విద్యా సాగర్ చాలా ఏళ్ల క్రితమే నాగారం, రాయికల్, అమ్మక్కపేట్‌లో ప్రారంభం చేశారని అన్నారు. ఉద్యోగం తీసుకోవడం కాదు, ఉద్యోగం ఇచ్చే స్థాయికి ఎదగాలని అన్నారు. అంబేద్కర్ ఆలోచనా విధానంతో ప్రతీ ఒక్కరూ నడవాలని అన్నారు. విద్యార్థుల జీవితానికి మెట్టు వేసేది ఉపాధ్యాయులని, ప్రాణాలను కాపాడేది వైద్యులని అన్నారు. విద్యార్థులు బాగా చదువుకొని ఐఎఎస్, ఐపిఎస్, డాక్టర్లు కావాలని, అలా కాకపోతే రాజకీయ నాయకులైనా కావాలని అన్నారు. ఏదైనా ప్రజా సేవ అన్నారు. ఈ సందర్భంగా వికాస్ రావు దంపతులను స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దీప, సెస్ మాజీ చైర్మన్ అల్లాడి రమేష్, సర్పంచ్ లింగంపల్లి సత్తయ్య, ఉప సర్పంచ్ పులి మంజూల మనోహర్, ఎంపిటిసి కవిత ప్రసాద్, నాయకులు మోకిలే విజేందర్, గంగాధర్, పెద్ద ఎత్తున్న గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వికాస్ రావు దంపతులకు గ్రామస్తులు డప్పువప్పుల్లతో స్వాగతం పలికారు.

# వెంకటేశ్వర స్వామి ఆలయంలో కుంకుమ పూజలు

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలం మల్యాల, బండపల్లి గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాల్లో శ్రావణ మాసం రెండవ శుక్రవారం రోజున కుంకుమ పూజలు, వరలక్ష్మి వ్రతం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శ్రీకాంతచార్యులు, వెంకట రమణా చార్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిపారు. ఆలయంలో ఉత్స వ మూర్తులను అలంకరించి, కుంకుమ పూజలు నిర్వహించారు. మహిళలు ప్రతి సంవత్సరం శ్రావణ మాసంలో ప్రత్యేకంగా జరుపుకునే పూజలలో వరలక్ష్మి వ్రతం ముఖ్యమైందని, పౌర్ణమికి ముందుకు వచ్చే శ్రావణ మాసంలోని రెండవ శుక్రవారం నాడు ఆచార సంప్రదాయాలు వస్తుందని అర్చకులు తెలిపారు. ప్రతీ ఒక్కరూ భక్తి శ్రద్ధలతో సౌభాగ్యంగా ఉండాలని, ప్రతీ మహిళా సుమంగళిగా ఉండాలని, అమ్మవారికి భక్తి శ్రద్ధలతో పూజలు



చేసుకుంటారన్నారు. అమ్మవారి కరుణా కటాక్షాలు ఉంటే ఆ ఇంటికి ధన ధాన్యాలు నిండుగా ఉంటాయని అన్నారు. ఆర్థికంగా సమృద్ధిగా ఉంటారని, కష్టాలు, దుఃఖాలు దూరమవుతాయని, అమ్మవారి ఆశీస్సులుంటే అన్ని విజయాలే సాధిస్తారని అన్నారు. ఈ పూజల్లో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

## బిఎల్ఎల ఎన్నికల శిక్షణ తరగతులు

గోదావరిఖని, ప్రభాతవార్త.

గోదావరిఖనిలోని స్థానిక దుర్గానగర్‌లోని ఆర్‌కె గార్డెన్స్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రామగుండం నియోజక వర్గ బిఎల్ఎల ఎన్నికల శిక్షణ తరగతుల కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథులుగా టిపిసి సీనియర్ సెక్రటరీ నిరంజన్, రాష్ట్ర ఎన్నికల కమిటీ మెంబర్ శశి భూషణ్ కాచే, పిసిసి జనరల్ సెక్రటరీ సౌమ్య గౌడ్, పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మక్కాన్‌సింగ్ హాజరయ్యారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించేందుకు బిఎల్ఎలు ముఖ్య పాత్ర పోషిస్తారని, పార్టీకి, ఓటరుకు మధ్య వారధిగా పని చేసే వారే బిఎల్ఎలని, ప్రతీ బూత్‌లలో తప్పుడు ఓటర్లను గుర్తించి వారిని తొలగించేలా, కొత్త ఓటర్లను చేర్పించేలా కృషి



చేయాలని అన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ల అధ్యక్షులు, ఎస్సీ, బిసి, మైనారిటీ, ఎన్ఎస్‌యుఐ, బూతుల బిఎల్ఎలు పాల్గొన్నారు.

# ధర్మపురి వార్త

## ఏఐటియుసి మహాసభల సందర్భంగా భారీ ప్రదర్శన

గోదావరిఖని, ప్రభాతవార్త.



ఏఐటియుసి అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ మహాసభల సందర్భంగా శుక్రవారం గోదావరిఖనిలో భారీ ప్రదర్శన జరిగింది. శుక్రవారం నుంచి మూడు రోజుల పాటు ఈ మహాసభలు జరుగనున్నాయి. ప్రదర్శన జీఎం కాలనీ గ్రౌండ్స్ నుంచి ప్రారంభమై అంబేద్కర్ చౌరస్తా మీదుగా బజారు ఏరియా నుంచి గాంధీ చౌరస్తా వరకు చేరుకుంది. ప్రదర్శనలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివ రావు, ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు బాలరాజు, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి వి.సీతారామయ్య, అదనపు ప్రధాన కార్యదర్శి మిర్యాల రంగయ్యతోపాటు నాయకులు డి.శేషయ్య, సారయ్య, కె.రాజ్‌కుమార్, ఎల్.ప్రకాష్, వీరభద్రయ్య, బాజీ సైదా, వైవి.రావు, వెంకటస్వామి, వేల్పుల నారాయణ, మేరుగు రాజయ్య, కె.సమ్మయ్య, మడ్డి ఎల్లయ్య, ఆరెల్లి పోశం, కె.రాజారత్నం, అన్నారావు, జిగురు రవీందర్, జె.రాంచందర్ తదితరులున్నారు.

## కార్మికులు కష్టపడి లాభాలు తెస్తే

గోదావరిఖని, ప్రభాతవార్త.



కార్మికులు కష్టపడి సింగరేణికి లాభాలు తెస్తే తన జేబు నుంచి అప్పన్నంగా ఇచ్చినట్టు సిఎం కెసిఆర్ ప్రకటనలు చేస్తున్నారని ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ అన్నారు. సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 2వ గనిపై ఐఎన్‌టియుసి గేట్ మీటింగ్ శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎస్ఆర్, డిఎంఎఫ్‌టి నిధులంటూ వేల కోట్ల కార్మికుల సొమ్మును వాడుకున్న ఈ ప్రభుత్వం కార్మికులను ఏనాడూ పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు. కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం లాభాల్లో నడిచే సింగరేణి సంస్థను ప్రైవేట్ వ్యక్తులకు అప్పచెప్పుంటే రాష్ట్ర ప్రభుత్వం దానికి సహకరిస్తుందని, ఎనిమిదేళ్ల మోడీ ప్రభుత్వానికి అంటకాగిన కెసిఆర్ ప్రభుత్వం ఇప్పుడు దొంగ పోరాటాలు చేస్తున్నారని విమర్శించారు. టిబిజికెఎస్ గుర్తింపు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఎటు పోయాయని ప్రశ్నించారు. సింగరేణి ప్రైవేటీకరణపై అంత చిత్తశుద్ధి ఉంటే ఎమ్మెల్యేలతో అసెంబ్లీలో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా తీర్మాణం చేయించాలని అన్నారు. సింగరేణి కార్మికులకు ఐఎన్‌టియుసి ఎల్లప్పుడూ వెన్నంటి ఉంటుందని, హక్కుల సాధన, సమస్యల పరిష్కారం కోసం ముందుండి పోరాడుతుందని అన్నారు. సమావేశంలో నాయకులు సదానందం, నర్సింహా రెడ్డి, ధర్మపురి, సమ్మయ్య, అన్వేష్, అల్లావుద్దీన్, గూడేటి శ్రీనివాస్, సాగర్, జగన్మోహన్, ఎదులాపురం శ్రీనివాస్ తదితరులున్నారు.

# ఎన్నికల విధులను పకడ్బందీగా నిర్వహించేందుకు సన్నద్ధం కావాలి

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ - సెక్టార్ అధికారుల శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ఎన్నికల విధులను అధికారులు పకడ్బందీగా నిర్వహించే విధంగా సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సెక్టార్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణ శ్రీతో కలిసి పాల్గొన్నారు. జిల్లాలో 3 అసెంబ్లీ నియోజక వర్గాల పరిధిలో 97 మంది సెక్టార్ అధికారులను నియమించడం జరిగిందని తెలిపారు. అధికారులు ఎన్నికల విధులపై స్పష్టత కలిగి ఉండాలని సూచించారు. ఫెయిర్ అండ్ ఫ్రీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్డీఓలు మధుమోహన్, వి. హనుమ నాయక్, తహశీల్దార్‌లు, కలెక్టరేట్ సి సెక్షన్ సూపరింటెండెంట్ ప్రకాష్, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ ప్రవీణ్, ఈ సెక్షన్ సీనియర్ అసిస్టెంట్ వినయ్ తదితరులటున్నారు.

# రాష్ట్రంలో విద్యా వ్యవస్థ నిర్వీర్యం

**- విద్యార్థుల భవిష్యత్తుతో సిఎం కెసిఆర్ చెలగాటం**

**- రాష్ట్రంలో నలుగురే రెగ్యులర్ డిఈఓలు - డిప్యూటీ డిఈవో,ఎంఈవో పోస్టులన్నీ ఖాళీలు**

**- ఉపాధ్యాయుల ఖాళీల భర్తీపై సిఎంకు చిత్తశుద్ధి కరువు**

**- 22 వేల ఉపాధ్యాయ ఖాళీలన్ని తక్షణమే భర్తీ చేయాలి - పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** రాష్ట్రంలో విద్యార్థుల భవిష్యత్తుతో సిఎం కెసిఆర్ చెలగాటం ఆడుతున్నారు,రాష్ట్రంలో 33 జిల్లాలో కేవలం నలుగురే రెగ్యులర్ డిఈవోలు,డిప్యూటీ డిఈవో,ఎంఈవో పోస్టులన్నీ ఖాళీలు ఉన్నాయని,ఉపాధ్యాయుల ఖాళీల భర్తీపై సిఎంకు చిత్తశుద్ధి కరువు,ప్రాథమిక విద్య నిర్వీర్యం చేశారని,22 వేల ఉపాధ్యాయ ఖాళీలన్నీ తక్షణమే భర్తీ చేయాలని,విద్యా బోధనకు ఆటంకం కలుగకుండా విద్యా వాలంటీర్లను నియమించాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇంధిరాభవన్‌లో శుక్రవారం పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని ఉపాధ్యాయ పోస్టులు అన్ని భర్తీ చేయాలని సిఎం కెసిఆర్‌కు తెలంగాణర రాష్ట్ర ఉద్యమం నిరుద్యోగులు,విద్యార్థులు,రాష్ట్ర ఏర్పాటుతో సమాన విద్య అవకాశాలు లభిస్తాయని,నిరుద్యోగ యువతకు స్థానికంగా ఉద్యోగ అవకాశాలు లబిస్తాయని భావిస్తే నిరాశే ఎదురైందన్నారు. తొమ్మిదిన్నర ఏళ్లుగా ఏ మేరకు ఉద్యమ ఆకాంక్షలు నెరవేరాయో ఆత్మ పరిశీలన చేసుకోవాలన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ఆంగ్ల మాధ్యమంలో అందరికీ సమాన విద్య లభిస్తుంది అనేది ప్రకటనలకే పరిమితం అయిందన్నారు.పాఠశాలల్లో మౌలిక వసతులు కరువై,కనీసం ఊడ్చేవాళ్లు కూడా లేరన్నారు.పాఠశాలల్లో స్కావెంజెర్లను తొలగించడంతో విద్యార్థులే మరుగుదొడ్లు శుభ్రం చేసుకోవాల్సిన పరిస్థితి నెలకొందన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో ఏటా విద్యార్థులు చేరిక తగ్గుతోందని,గతేడాది విద్యార్థుల సంఖ్య 23 లక్షల నుండి ఈ ఏడాది 21 లక్షలకు తగ్గిపోయిందన్నారు.రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 22 వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయకపోవడంతో విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలకు వెళ్లేందుకు ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని అన్నారు.రాష్ట్రంలోని 33 జిల్లాల్లో కేవలం నలుగురు మాత్రమే రెగ్యులర్ డిఈవోలు పని చేస్తుండటం విద్యా వ్యవస్థపై ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని విమర్శించారు.రాష్ట్రంలో అన్ని డిప్యూటీ డిఈవో పోస్టులు, ఎంఈవో పోస్టులు ఖాళీలు ఉన్నాయన్నారు. ప్రధానోపాధ్యాయులు ఎంఈవోలుగా అదనపు బాధ్యతలు నిర్వహిస్తు న్నారన్నారు. ఉపాధ్యాయ ఖాళీలు భర్తీ చేయకుండా ప్రాథమిక విద్యను నిర్వీర్యం చేస్తున్నారని ధ్వజమెత్తారన్నారు.ఉన్నత స్థాయి విద్యా ప్రైవేట్ విశ్వ విద్యాలయాలకు అప్పగించారన్నారు.ప్రైవేట్ విశ్వ విద్యాలయాల్లో కేవలం 25 శాతం కేటాయించి 75 శాతం సామాజిక రిజర్వేషన్ అమలు చేయకపోవడంతో స్థానికత ఆధారంగా కొనసాగిన తెలంగాణ ఉద్యమ లక్ష్యం నీరుగారుతోందన్నారు.రాష్ట్రంలో టెట్ అర్హత సాధించిన నిరుద్యోగులు సుమారు 4 లక్షల మంది ఉన్నారన్నారు.రాష్ట్రంలో 22 వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఉపాధ్యాయ పోస్టులు చేయడంలో చిత్తశుద్ధి ఎందుకు చూపడం లేదని ప్రశ్నించారు.గురుకుల పాఠశాలలను 1983 లోఆరంభించామని గుర్తు చేశారన్నారు.మోడల్ స్కూల్,కస్తూర్బా పాఠశాల ఏర్పాటు చేసినామని,విద్యా వాలంటీర్‌ను కొనసాగించాలన్నారు.రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులన్నీ భర్తీచేసే ప్రక్రియ ప్రారంభించాలని అన్నారు.ఈ సమావేశంలో పిసిసి ప్రచార కమిటీ సభ్యులు గిరి నాగభూషణం,బండ శంకర్,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కల్లెపల్లి దుర్గయ్య,మాజీ కౌన్సిలర్ గాజుల రాజేంధర్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గాజంగి నందయ్య,జగిత్యాల రూరల్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జున్ను రాజేంధర్,జిల్లా కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు సిరాజోద్దీన్ మన్సూర్,పిసిసి ఎన్ఆర్ఐ సెల్ కన్వీనర్ చాంద్‌పాషా,సారంగాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొంద్ర రాంచంద్రారెడ్డి,చందా కిషన్,మామిడిపల్లి మహిపాల్,మనోహర్ పాల్గొన్నారు.

# 38వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాలను ప్రారంభించిన అదనపు కలెక్టర్

**- నేత్రదానం, అవయవదానం చేయడం వలన ఆ పుణ్యం మన పిల్లలకు దక్కుతుంది**

**- అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్**





**ఓదెల, ప్రభాత వార్త:** ప్రజలు నేత్రదానం, అవయవదానం చేయడం వలన ఆ పుణ్యం మన పిల్లలకు దక్కుతుందని అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ పేర్కొన్నారు. ఓదెల మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో 38వ జాతీయ నేత్రదాన పక్షోత్స వాలకు ముఖ్యఅతిథిగా వచ్చిన జిల్లా అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ కు స్వాగతం పలికి వారికి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆదనపు కలెక్టర్ పక్షోత్స వాలను కరపత్రాలను ఆవిష్కరించి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.... ఓదెల మండల కేంద్రంతో పాటు అబ్బిడిపల్లి గ్రామాల ప్రజల సహకారంతో నేత్రదానం చేయటానికి పూర్తిగా గ్రామాలు తీర్మానం చేసి ఇది వరకే సదాశయ ఫౌండేషన్ వారిక అందజేశామని నేత్రదానం, అవయవదానంలో భారత దేశంలో తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో ఉందని అలాగే అన్ని గ్రామాల కన్నా ఓదెల గ్రామంలో 150 నేత్రదానంతో మొదటి స్థానంలో ఉందని వారన్నారు. 38వ జాతీయ నేత్రదాన పక్షోత్స వాలు ఆగస్టు 25 నుంచి సెప్టెంబర్ 8వ తారీకు వరకు జరుగుతాయని వారన్నారు. ఈ సందర్భంగా ఆదనపు కలెక్టర్ మాట్లాడుతూ.... నేత్రదానం చేయడంలో ఓదెల మండల కేంద్రంతో పాటు అబ్బిడిపల్లి గ్రామాలు తీర్మానం చేయడం ఎంతో సంతోషకరమని వారికి అభినందనలు తెలిపారు. అదే విధంగా 150 నేత్రదానాలు చేసి ఓదెల గ్రామం రాష్టంలో మొదటి స్థానంలో ఉండడం నేత్రదానం చేసిన వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. నేత్రదానం, అవయవ దానం చేసిన ఆ పుణ్యం మన పిల్లలకు దక్కుతుందని అవయవ దానం చేయడంతో డాక్టర్ కోర్సులు చదివేవారికి ఎంతో ఉపయోగపడతాయని నేత్రదానం, అవయవ దానం చేయడానికి ముందుకొచ్చి గ్రామాలు తీర్మానం చేయడం ఎంతో గొప్పతనం అని, ఈ కార్యక్రమం 150 కాకుండా 10 సంవత్సరాలలో 1500 నుండి 15వేల వరకు పోతుందని వారన్నారు. దీనికి ప్రజలు సహకరించాలని వారన్నారు. నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులు చెరుకు సదానందం, తాళ్ళపల్లి లక్ష్మణ్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్, ఎంపిపి కునారపు రేణుకా దేవి, తహశీల్ధార్ బి. యాకన్న, ఎంపిడివో జి. సత్తయ్య, మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, ఉప సర్పంచ్ తీర్థాల కుమార్, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట నాయకులు తాళ్ళపల్లి లక్ష్మణ్, వార్డు సభ్యులు క్యాతం వెంకటేశ్వర్లు, మీనుగు సంతోష్, అప్పని తిరుపతి, వంగ రాయమల్లు, డాక్టర్ సతీష్, ఫౌండేషన్ జిల్లా అధ్యక్షులు మెరుగు భీష్మచారి, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, ఎస్ఎంఎస్ చైర్మన్ ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు, కేజిబివి ఎస్ఓ జ్యోతి, గ్రామపంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ రెడ్డి, రామడుగు వెంకటేశ్వర్లు, టీచర్స్ అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**- వివిధ ప్రభుత్వ కార్యక్రమాల అమలుపై తహశీల్దార్‌లతో సమీక్ష**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ప్రభుత్వ లక్ష్యాలను సకాలంలో పూర్తి చేసేలా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ జివి.శ్యాంప్రసాద్ లాల్‌తో కలిసి గృహలక్ష్మి లబ్ధిదారుల ఎంపిక, ధరణి పోర్టల్ దరఖాస్తుల పరిష్కారం, ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య 59 కింద రుసుము వసూలు, జీవో 58 దరఖాస్తుల పరిశీలన, ఇంటి పట్టాల పంపిణీ తదితర అంశలపై వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో ఆర్డీఓలు, తహశీల్దార్లతో సమీక్షించారు. ఈ సమావేశంలో ఆర్డీఓలు మధుమోహన్, వి. హనుమ నాయక్, తహశీల్దార్‌లు, కలెక్టరేట్ సి సెక్షన్ సూపరింటెండెంట్ ప్రకాష్, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ ప్రవీణ్, ఈ సెక్షన్ సీనియర్ అసిస్టెంట్ వినయ్ తదితరులటున్నారు.

# ఓటరు జాబితాలో పౌరులు తమ పేర్లను నమోదు చేసుకోవాలి

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలో 18 సంవత్సరాలు నిండిన వారందరూ అక్టోబర్ 1, 2023 నాటికి 18 సంవత్సరాలు నిండబోయే పౌరులు తమ పేర్లను ఓటర్ల జాబితాలో నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా ఆగస్టు 26, 27, సెప్టెంబర్ 2, 3 తేదీల్లో ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రజలు ప్రత్యేక క్యాంపులను సద్వినియోగం చేసుకొని, ప్రతీ ఒక్కరూ తమ పేర్లు ఓటరు జాబితాలో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని కోరారు.

# నేడు స్పెషల్ క్యాంపేయిస్ డే

**- నేడు ప్రతి పోలింగ్ కేంద్రంలో ప్రత్యేక క్యాంపు ఏర్పాటు - జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి**

**కరీంనగర్, ప్రభాతవార్త:** జిల్లాలో శనివారం అన్ని పోలింగ్ కేంద్రాలలో స్పెషల్ క్యాంపేయిన్ డేలను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి ఒక ప్రకటనలో తెలిపారు. ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా శనివారం, ఆదివారం, సెప్టెంబర్ 2,3 తేదీల్లో జిల్లాలోని ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రత్యేక క్యాంపు నిర్వహించే సమయంలో సంబంధిత బూత్ లెవెల్ అధికారులు పోలింగ్ కేంద్రాల వద్ద ఉదయం 10 గంటల నుండి ఓటరు జాబితాతో అందుబాటులో ఉంటారని, ప్రజలు ప్రత్యేక క్యాంపులను సద్వినియోగం చేసుకోని ప్రతి ఒక్కరు తమ పేర్లు ఓటర్ జాబితాలో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని కలెక్టర్ కోరారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి వారి పోలింగ్ కేంద్రాలలో బిఎల్‌ఓల వద్ద ఉన్న జాబితా ఆధారంగా ఓటర్ల వివరాలును సరిచూసుకోని అభ్యంతరాలు, ఆక్షేపనలు, ఉన్నట్లైతే తెలియజేయాలని, అదేవిధంగా అక్టోబర్ 1, 2023 నాటికి 18 సంవత్సరాలు నిండిన వారిని ఓటరుగా గుర్తించేలా ఫామ్-6 ద్వారా వారి దరఖాస్తును సమర్పించాలని తెలిపారు.

# 2023-24 వానాకాలం వరి ధాన్యం కొనుగోలుపై కార్యాచరణ ప్రణాళిక తయారు చేయండి

**- అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్**

**కరీంనగర్, ప్రభాతవార్త:** వానాకాలం వరి ధాన్యం కొనులుపై కార్యాచరణ ప్రణాళిక తయారు చేయాలని అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో వానాకాలం వరి ధాన్యం 2023-24పై వ్యవసాయ, సహకార, పౌర సరఫరాల శాఖ అధికారులు, రైస్ మిల్లర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 2023-24 వానాకాలం వారి ధాన్యం కొనుగోలు కోసం ఏర్పాటు చేయనున్న కొనుగోలు కేంద్రాల్లో తగినన్ని టార్పాలిన్లు, ధాన్యం తూర్పరబట్టే యంత్రాలు, మంచినీరు, కరెంట్ కనెక్షన్ సమకూర్చుకోవాలని అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిబంధన మేరకు వరి ధాన్యాన్ని కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి సురేష్‌రెడ్డి, జిల్లా మేనేజర్ రజనీకాంత్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్, జిల్లా సహకార అధికారి మనోజ్‌కుమార్ డీసీఎంఎస్ మేనేజర్ వెంకటేశ్వరరావు, హాక పిడి కృష్ణ గౌడ్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నర్సింగరావు, కార్యదర్శులు కరుణాకర్, రాజమౌళి, పౌరసరఫరాల వాఖ డీటీలు, ఇన్స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

